సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper




సంకలనం : తెలుగుదేశం పార్టీ | 11 అక్టోబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 235



6

వ్యక్తులపై కక్షతో వ్యవస్థలను

## నాశనం చేయడం దుర్మార్గం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు



8

రాజధాని నిర్మిస్తామంటేనే...

## అమరావతి రైతులు భూములిచ్చారు!

మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



8

రాష్ట్రంలో నానాటికీ

## దిగజారుతున్న విద్యా వ్యవస్థ

మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్

వికేంద్రీకరణ అంటే...

# విశాఖ ఆస్తులను దోచుకోవడమా?



- వికేంద్రీకరణపై చిత్తశుద్ధి ఉంటే వేలకోట్ల పంచాయితీ నిధులు దొంగిలిస్తారా?
- మీరు ఆడుతున్న మూడుముక్కలాటకు చట్టబద్ధత ఉందా?
- రాజకీయ కుట్రతో చేస్తున్న మీ విచ్ఛిన్నవాదానికి ప్రజామోదం ఉందా?
- కేంద్రీకృత దోపిడీ విధానాలను అవలంభిస్తున్న మీరు.. వికేంద్రీకరణ పేరుతో చేస్తున్నది కొంగజపం కాదా?

4

## జగన్‌రెడ్డి కపట నాటకాన్ని ఎండగడదాం!



6

మూడు రాజధానులపై...

# ఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉందా జగన్‌రెడ్డీ?

- ప్రత్యేక హెూదా తెస్తామని మోసంచేసినవారు రాజీనామా చేయాలి
- విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర దోపిడీ కోసమే 3 రాజధానులు
- మాట మీద నిలబడిన వారు కాదు, మాట తప్పినవారు రాజీనామా చేయాలి
- విశాఖ కేంద్రంగా జరిగే భూదోపిడీపై సీబీఐ విచారణ జరిపించాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

7



# మహాపురుషుడి మైలురాళ్లు




## భారీ బస్ స్టేషన్‌లు నిర్మాణం

హైదరాబాద్, విజయవాడ,
గుంటూరు, తిరుపతి,
నగరాలలో
భారీ బస్‌స్టేషన్‌లు
నిర్మాణానికి
రూపకల్పన చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## వర్చ్యువల్ క్లాస్‌రూమ్స్

ప్రభుత్వ పాఠశాలల్లోని
విద్యార్థులకు అధునాతన
విద్యా విధానాలు
అందించడం కోసం
1,216 పాఠశాలల్లో
వర్చ్యువల్ క్లాస్‌రూమ్స్‌ను
2017లో ప్రవేశపెట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్


ఆడపడుచులకు
స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన
సమజీవనం కలిగించాలన్నదే
తెలుగుదేశం ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : గొర్రెలు, మేకలకు రూ.6 వేలు ఇన్సూరెన్స్
111
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
ఇచ్చిన హామీ
అమలుకాలేదు...
ఇవ్వాల్సిన పరిహారం
కూడా ఎగ్గొట్టారు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

## వికేంద్రీకరణ అంటే...

# విశాఖలో ఆస్తులు కొట్టేయడమా?

- వికేంద్రీకరణపై చిత్తశుద్ధి ఉంటే వేలకోట్ల పంచాయితీ నిధులు దొంగిలిస్తారా?
- మీరు ఆడుతున్న మూడుముక్కలాటకు చట్టబద్ధత ఉందా?
- రాజకీయ కుట్రతో చేస్తున్న మీ విచ్ఛిన్నవాదానికి ప్రజామోదం ఉందా?
- కేంద్రీకృత దోపిడీ విధానాలను అవలంభిస్తున్న మీరు
- వికేంద్రీకరణ పేరుతో చేస్తున్నది కొంగజపం కాదా?

**విశాఖలో జే-గ్యాంగ్ 40 నెలల్లో దోచుకున్న భూ దోపిడీ వివరాలు**

| వ.నెం. | దోచుకున్న భూములు | రూ.కోట్లలో |
|---|---|---|
| 1. | విశాఖ ఏజన్సీలో బాక్సయిట్ | 15,000 |
| 2. | విశాఖపరిసరాల 3వేల ఎకరాల 22ఎ భూముల రెగ్యులరైజేషన్ ద్వారా | 6,000 |
| 3. | దసపల్లా భూములు బినామీపేర్లతో కొట్టేయడం ద్వారా | 3,000 |
| 4. | రుషికొండను గుండుకొట్టించడం ద్వారా | 3,000 |
| 5. | ప్రభుత్వ భూముల తాకట్టుతో | 3,000 |
| 6. | గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటా అమ్మకం ద్వారా | 2,500 |
| 7. | పంచగ్రామాల భూములు క్రమబద్ధీకరణ పేరుతో | 2,500 |
| 8. | ఎన్ సిసి ల్యాండ్స్ కారుచౌకగా కొట్టేయడం ద్వారా | 1,500 |
| 9. | భోగాపురం - వైజాగ్ రహదారివెంట భూముల ఆక్రమణ | 1,500 |
| 10. | సిబిసిఎసి చర్చి భూములు | 600 |
| 11. | బే పార్కు | 450 |
| 12. | భోగాపురం ల్యాండ్స్ | 400 |
| 13. | హెటిరోకు భూముల కేటాయింపుతో | 400 |
| 14. | ప్రేమ సమాజం భూములు | 200 |
| | దోచుకున్న మొత్తం భూముల విలువ | 40,050 |

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తమ అడ్డగోలు దోపిడీ విధానాలు బయటకు వచ్చినపుడు, చేతగాని పాలన విధానాల్లో డొల్లతనం బట్టబయలైనపుడల్లా గత మూడున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడుతున్న వింత నాటకం డైవర్షన్ పాలిటిక్స్. గత కొంతకాలంగా జగన్ అండ్ కో మూడురాజధానుల పేరుతో ఆడుతున్న డ్రామా వెనుక ఉన్న అసలు రహస్యం కూడా ఇదే. 40నెలల దోపిడీ, విధ్వంసక పాలన కారణంగా ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత ఓవైపు...ఆర్థిక క్రమశిక్షణా లేమి కారణంగా పీకల్లోతు అప్పులు మరో వైపు... మూడున్నరేళ్లలో దోచుకున్న రెండులక్షలకోట్ల దోపిడీ బండారం బట్టబయటలవుతుందన్న భయం ఇంకోవైపు... వెరసి సిఎం జగన్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ గడ్డుపరిస్థితుల నుంచి గట్టేందుకు తమ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ డైరక్షన్ లో జగన్ ఆడుతున్న డేంజరస్ గేమ్ మూడు ముక్కలాట. ఒక్క విశాఖ నగరంలోనే ఎ1, ఎ2లు కలిసి 40నెలల్లో 40వేల కోట్లు దోచుకున్న వ్యవహారాలను పత్రికలు రోజుకొక్కటిగా బయటపెడుతుండటంతో ఊపిరిసలపని ముఖ్యమంత్రి జగన్... మరోమారు ప్రజల దృష్టిమళ్లించే రాజకీయానికి తెరలేపారు. దేశంలో ప్రస్తుతం మూడంచెల పరిపాలనా విధానం నడుస్తోంది. ప్రజలకోసం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏమేం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా నిర్వచించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు ఉద్దేశించిన 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ప్రత్యేకంగా నిధులను కూడా విడుదలచేస్తోంది. అటువంటి నిధులను కూడా జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం దారిమళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఇప్పుడు రాజకీయ అవసరాల కోసం మూడురాజధానుల పేరుతో కొంగజపం చేస్తోంది.

### మూడేళ్ల పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

జగన్‌రెడ్డి పంచాయితీలకు, పురపాలికులకు కేంద్రం పంపిన రూ.12వేల కోట్ల నిధులు దారి మళ్ళించారు. సర్పంచ్‌లు భిక్షాటన చేసే స్థితి తెచ్చారు. ఈ రకంగా వికేంద్రీకరణపై గొడ్డలివేటు వేసింది. అలాగే స్థానికసంస్థలకు విధులు బదిలీచేయాలని రాజ్యాంగం సవరణలు స్పష్టంచేశాయి. విధులు బదిలీచేయక పోగా ఎన్నికైన సర్పంచులు, ఛైర్మన్‌లు,మేయర్‌లకు పోటీగా రాజ్యాంగేతర వ్యవస్థల్ని పెట్టి స్థానిక సంస్థల్లో ఉన్న కొద్దిపాటి విధుల్ని కూడా కబ్జా చేశారు. పట్టణా ల్లో, గ్రామాల్లో అభివృద్ధికి గండికొట్టారు. వికేంద్రీకర ణకు పట్టుకొమ్మలైన స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేశారు.

### మూడేళ్లలో ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందిందా?

కేసుల మాఫీ కోసం ప్రత్యేక హెూదాను, విభజన చట్టం హక్కుల్ని, 31 మంది వైకాపా ఎంపీలను దారాదత్తం చేసి అన్ని జిల్లాల అభివృద్ధికి వెన్నుపోటు వైసిపి పాలకులు పొడిచారు. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లోని 7జిల్లాలకు కేంద్రం విడుదల చేసిన నిధులు రూ.700 కోట్లు దారి మళ్ళించి వెనుకబడ్డ జిల్లాలకు ద్రోహం చేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో ప్రాంతీయ చిచ్చు నాటకమాడి కృష్ణా-గోదావరి జలాల్లో బచావత్ ట్రిబ్యునల్ దిగువ రాష్ట్రానికి(ఏపీ) కల్పించిన ప్రత్యేక హక్కుల్ని కేంద్రానికి దారాదత్తం చేశారు. నీటి వనరులపై వికేంద్రీకరణకు గండికొట్టి కేంద్రీకృతం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, గాలేరు-నగరి, హంద్రీ నీవా లాంటి ప్రాజెక్టులకు, పోలవరానికి తగు మోతాదులో నిధులు కేటాయించకుండా రైతుల అభివృద్ధిని దెబ్బతీశారు. విద్యుత్‌ఛార్జీలు భారీగా పెంచి, పరిశ్రమలపై దాడులు చేయడం వల్ల అవి పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడం వల్ల జిల్లాల అభివృద్ధి కుంటుపడిరది. అనంతపురం జిల్లా నుండి కియా అనుబంధ పరిశ్రమలు కర్నాటకకు, విశాఖలోని టెంపుల్‌టన్ తెలంగాణాకు, లులూ కన్వెన్షన్ సెంటర్ కేరళకు, చిత్తూరు జిల్లాలోని అమర్‌రాజ తమిళనాడుకు వెళ్ళిపోయాయి. అమరావతి ప్రజారాజధానిని విధ్వంసం చేయడం వల్ల తెలంగాణా భూములకు విలువ పెరిగి 26 జిల్లాల భూముల విలువ దెబ్బతిన్నది. వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించే రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయింది. అమరావతి విధ్వంసం వల్ల అక్కడకు వచ్చే సింగపూర్ అంకుర పరిశ్రమతో పాటు 139 సంస్థలు దెబ్బతిని 26 జిల్లాల యువతకు వచ్చే లక్షలాది ఉద్యోగాలు పోయాయి.

### మానవ వనరుల నిర్వీర్యం!

రూ.37 వేల కోట్లకు పైగా సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల అభివృద్ధిని దెబ్బతీశారు. తాడేపల్లి ప్యాలెస్ ఏడాదికి రూ.5 వేల కోట్లు కమిషన్ కొట్టెయ్యడానికి మద్యం రేట్లు భారీగా పెంచి, జె-గ్యాంగ్ కంపెనీల్లో తయారయ్యే నాసిరకం మద్యం పోసి మందు రాయుళ్ళ ఇల్లు, వల్లు గుల్ల చేస్తున్నారు. ఇసుకలో రూ.10 వేల కోట్లు లూటీ చేయడానికి రేట్లు నాలుగు రెట్లు పెంచి 125 వృత్తులు, వ్యాపారాల్ని బలహీనపరిచారు. ఇలా జగన్‌రెడ్డి పాలనలో స్థానిక సంస్థలు, ప్రాంతాలు, జిల్లాల అభివృద్ధి మంట కలిసిపోయింది. అలాగే సామాజిక న్యాయం, మానవాభివృద్ధి పతనమైంది. నవరత్నాలు నవమోసాలయ్యాయి. రూ.5 లక్షల కోట్లు అప్పు తెచ్చి రూ.2 లక్షల కోట్లు జగన్‌రెడ్డి ముఠా లూటీ చేసింది. ప్రశ్నించే పౌరులు, ప్రతిపక్షాలు,

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# వికేంద్రీకరణ అంటే... విశాఖలో ఆస్తులు కొట్టేయడమా?

మీడియాపై అక్రమకేసులు,దాడులుచేస్తున్నారు. అయినా ప్రజా తిరుగుబాటు రోజురోజుకు పెరుగుతున్నది. ఇంక చెప్పుకోవడానికి ఏమీ లేక, చెయ్యడానికి ఏమీ లేక, తన దోపిడీ పీడన నుండి ప్రజాదృష్టి మళ్ళించడానికి కుల, మత, ప్రాంతీయ ద్వేషం రెచ్చగొట్టే కుట్రకు దిగారు. అందులో భాగమే మూడుముక్కలాట-మూడు రాజధానులు చేసే అధికారం శాసనసభకు లేదని తెలిసీ జగన్నాటకం ఆడుతున్నాడు.

## మూడుముక్కలకు చట్టబద్ధత ఉందా?

రాజధానిని ఎక్కడికైనా మార్చే అధికారం శాసనసభకు లేదని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి మరియు జస్టిస్ డి.వి.యస్.యస్ సోమయాజులు గార్ల ఉన్నత ధర్మాసనం 03.03.2022న 307 పేజీల చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. తీర్పులోని పేరా 17, 492, 493లలో రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదని స్పష్టం చేసింది.

సుప్రీంకోర్టు తీర్పు "మంగళసింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా" కేసులోని పేరా 6ను ప్రస్తావిస్తూ రాజధానిలో భాగాలైన లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడీషియరీ విభాగాల ఏర్పాటు భారత రాజ్యాంగంలోని అర్టికల్ 4ప్రకారం పార్లమెంటు పరిధిలోకే వస్తుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.

"ఒక రాష్ట్ర పరిధిలో రాజధానులు ఏర్పాటుపై ఆ రాష్ట్ర శాసనసభకు విస్పష్టమైన అధికారం వుండేలా రాజ్యాంగ సవరణకోరుతూ రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి ఒకప్రయివేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి చట్టబద్ధంగా తిరుగులేని అధికారం కల్పించే ఉద్దేశంతో అర్టికల్ 3ఎ ని మార్పు చేస్తూ రాజ్యాంగ సవరణచేయాలని 05.08.2020న రాజ్యాంగ సవరణ బిల్లును విజయసాయిరెడ్డి ప్రవేశపెట్టడం అంటే అర్థంఏమిటి?మూడుముక్కల రాజధాని ఏర్పాటు అధికారం శాసనసభకు లేదని జగన్‌రెడ్డికి బాగా తెలుసు. అయినా ఎందుకు వికేంద్రీకరణ పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు? ప్రాంతీయ,కుల విద్వేషాలు రెచ్చగొట్టి తన దోపిడీ నుండి, సంక్షేమ పథకాల కోతల నుండి,పనులు-ధరల బాదుడు నుండి, తన ముఠా అచరాచకాల నుండి ప్రజల దృష్టి మళ్లించే కుట్రకు దిగారు. జగన్‌రెడ్డి గాలానికి తగులుకొని మరోమారు మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని రైతుల మహాపాదయాత్ర రుజువు చేస్తున్నది.

## జగన్‌రెడ్డి విచ్ఛిన్నవాదానికి ప్రజామోదం ఉందా?

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిటీ నివేదికలోని సర్వేలో విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని ఏర్పాటుకు రాష్ట్ర ప్రజలు 52% మంది అనుకూలంగా వున్నారని పేర్కొన్నారు.

శివరామకృష్ణ రిపోర్టు శాసనసభకు చంద్రబాబు ప్రభుత్వం పెట్టింది. దాని ప్రకారం రాష్ట్రానికి కేంద్ర బిందువులో రాజధాని ఏర్పాటుతోపాటు 3 మెగా సిటీలు, 14స్మార్ట్ సిటీలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి విధానంతో శాసనసభలో 04.09.2014న తీర్మానం పెట్టడమైంది. జగన్‌రెడ్డితోపాటు అన్ని పార్టీల శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి, పుట్టమట్టి తెచ్చి, పవిత్ర నదీజలాలు తెచ్చి, అన్ని మతాల ప్రార్థనా మందిరాలలో పూజలు చేసిన తరువాత ప్రధాని చేతుల మీదుగా అమరావతి ప్రజారాజ్యానికి శంకుస్థాపన చేయడమైంది.

- తాజాగా హిందూ పత్రిక సర్వే ప్రకారం 26 జిల్లాలోని 83%ప్రజలు అమరావతి ఆమోదం తెలిపారు. అన్ని ప్రతిపక్షాలు మద్దతు ప్రకటించాయి.
- ఊరంతా ఒకదారైతే ఉలిపికట్టెదొకదారి అన్నట్టుగా జగన్‌రెడ్డి మానసిక స్థితి తయారైంది.
- జగన్‌రెడ్డి విచ్ఛిన్నవాదానికి ప్రజల మద్దతులేదు. ప్రతిపక్షాల మద్దతులేదు. చట్టబద్ధత, ధర్మబద్ధత లేదు.
- శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టును వక్రీకరించి జగన్‌రెడ్డి ముఠా అబద్ధపు ప్రచారం చేస్తున్నది.

## జగన్‌రెడ్డి పాలనంతా కేంద్రీకృతమే!

- మద్యం వ్యాపారాన్ని కేంద్రీకృతంచేసి ఏడాది రూ.5 వేల కోట్లు మొత్తం ఐదేళ్లలో రూ.25 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ దోచుకుంటున్నది.
- ఇసుక కేంద్రీకృతం చేసి ఏడాదికి రూ.10 వేల కోట్లు దోపిడీ చేస్తున్నది.
- స్థానిక సంస్థల నిధుల్ని కేంద్రీకృతం చేసింది.
- ప్రభుత్వ కొనుగోళ్లు, కాంట్రాక్టు వర్క్స్ కేంద్రీకృతం.
- గనులన్నీ కేంద్రీకృతం.
- ప్రభుత్వం యాడ్స్‌లో మంత్రుల బొమ్మలు తొలగించి జగన్‌రెడ్డి ఒక్కడి ఫోటోతోనే ఊరేగుతున్నాడు.
- ప్రభుత్వ కార్పొరేషన్ల నిధులు దారి మళ్ళించి ప్రభుత్వం వద్ద కేంద్రీకృతం చేశారు.
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు కేంద్రీకృతం.
- కేంద్రం పంపిన విపత్తు సహాయ నిధులు రూ.1100 కోట్లు దారి మళ్ళింపు.
- కేంద్రం పంపిన రేషన్ బియ్యం 5.65లక్షల టన్నులు తెల్ల రేషన్ కార్డుదారులకు ఎగనామం.
- పన్నుల పెంపు, ధరల పెంపు, అప్పుల పెంపు ద్వారా ఒక్కో కుటుంబంపై రూ.2.50 లక్షల అదనపు భారం వేశారు.
- ఐఏయస్, ఐపీయస్ అధికారాలన్నీ బెదిరించి తన చేతిలో కేంద్రీకృతం.
- ప్రభుత్వ ఉద్యోగులు, పొదుపు మహిళ పొదుపు నిధులు కేంద్రీకృతం.
- చివరకు తల్లి,చెల్లిని గెంటేశారు. తండ్రి ఆస్తిలో చెల్లికి సమానవాటా ఇవ్వకుండా కుటుంబ సంపద కేందీకృతం.
- జగన్‌రెడ్డి పచ్చి నియంత - వికేంద్రీకరణ గురించి మాట్లాడడమంటే దెయ్యాలు వేదాలు వల్లించడమే.

## చంద్రన్న పాలనలోనే నిజమైన వికేంద్రీకరణ

అనంతపురం ఎడారి అవుతుందన్నారు. ఆ జిల్లాకు చంద్రన్న హంద్రీ-నీవా ద్వారా నీరు పారించారు. దీనితో పెనుగొండలో దక్షిణకొరియాకు చెందిన కియా కార్ల పరిశ్రమను చంద్రన్న తెచ్చారు. రెండేళ్లలోనే 2 లక్షల కార్లు అమ్మారు. ఈకార్ల అమ్మకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల ద్వారా రూ.12,000 కోట్లు సమకూరింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.6,400కోట్లు పన్నుల ద్వారా ఆదాయం వచ్చింది. కొన్నివేల మందికి ఉద్యోగాలు,ఉపాధి వచ్చింది. రూ.5 లక్షలు, రూ.10లక్షలున్న ఎకరా ధర చుట్టుపక్కల 50 కి.మీ. పరిధిలో నేడు రూ.50 లక్షల నుండి రూ.1.5 కోట్ల వరకు పెరిగింది. సంపద సృష్టి అంటే ఇది. అభివృద్ధి అంటే ఇది. ఇదే విధంగా ఐదేళ్ళ చంద్రన్న పాలనలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి అన్ని జిల్లాలలో 39వేల పరిశ్రమలు స్థాపించబడ్డాయి. అందులో 5.13లక్షల ఉద్యోగాలు,ఉపాధివచ్చింది. కేంద్ర విద్యాసంస్థలు సాధించి అన్నిజిల్లాల్లో స్థాపించడమైంది. నదుల అనుసంధానానికి రూ.64వేల కోట్లు ఖర్చు చేయడమైంది. 12లక్షల గృహాలు నిర్మించారు. 10వేల మెగావాట్ల నూతన విద్యుత్ ప్లాంట్లు స్థాపించారు. 26 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించారు. ప్రతి పంచాయితీ,ప్రతి పట్టణంలో స్థానిక సంస్థలకు పుష్కలంగా నిధులిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా స్వయం ఉపాధి కల్పించారు. రైతుల పంటలు కొని వారంలో డబ్బులు రైతులు జమ చేశారు. ఉద్యోగులకు 43%ఫిట్‌మెంట్ ఇచ్చారు. రెండు డీయస్సీలు, ఏపీపీయస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ జరిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో 10 లక్షల ఉద్యోగాలిచ్చారు. డ్వాక్రా రుణమాఫీ చేసి రుణాలు రెట్టింపు పెంచారు. కండిషన్లు లేకుండా విదేశీ విద్యకు నిధులు ఇచ్చారు. చంద్రబాబు పాలనలో ఇలా అన్ని గ్రామాలు, అన్ని పట్టణాలు, అన్ని నియోజకవర్గాలు, అన్ని జిల్లాలలో అభివృద్ధి జరిగింది. అన్ని ప్రాంతాలలో అభివృద్ధి జరగడమే కాక అన్నివర్గాల ప్రజల సాధికారత పెంచడమైంది. నిజమైన వికేంద్రీకరణ జరిగింది చంద్రన్న పాలనలోనే.

గతంలో సైబరాబాద్ నిర్మించి ఉమ్మడి ఏపీలోని 294నియోజకవర్గాలలోని 13లక్షల మందికి ఉద్యోగాలు,ఉపాధి కల్పించారు. సైబరాబాద్ అభివృద్ధితోపాటు ఆనాడు అన్ని జిల్లాల్లో అభివృద్ధి చేశారు. హైదరాబాద్ అభివృద్ధివల్ల ఇతర జిల్లాలు వెనుకబడ్డాయనేది అబద్ధం. రాష్ట్రం విడిపోవడానికి మొదటి కారణం వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనఅనుచరుడు చిన్నారెడ్డి ద్వారా ప్రాంతీయ చిచ్చు పెట్టారు. ముక్కలైన తెలుగు రాష్ట్రాలకు ఈరోజు ఢిల్లీలో విలువ లేకుండా పోయింది. మిగిలిన ఈ చిన్న రాష్ట్రంలో జగన్‌రెడ్డి రాజకీయ స్వార్థ ప్రయోజనం కోసం మూడుముక్కలాట ఆడుతున్నారు. వికేంద్రీకరణ పేరుతో విచ్ఛిన్నవాదం చేస్తున్నారు.

## ఆస్తుల కబ్జాకే విశాఖపై కపటప్రేమ!

- తాజా మూడు వేలకోట్ల విలువైన దస్‌పల్లా భూముల్ని విజయసాయిరెడ్డి కొట్టేసే ప్రయత్నం ముమ్మరంగా చేస్తున్నారు.
- ఉత్తరాంధ్రలోని బమిడికలొద్దిలో లాటరైట్ ముసుగులో బాక్సైట్‌ను వై.వి.సుబ్బారెడ్డి రూ.15వేలకోట్ల విలువైన దోపిడీ చేస్తూ కొంత భారతీ సిమెంట్‌కు తరలిస్తున్నారు.
- బీచ్‌శాండ్, మోనోజ్కెట్ ద్వారా రూ.6వేల కోట్ల దోపిడీకి కుట్ర.
- మూడేళ్లలో 72వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయంటే జగన్‌రెడ్డి భూమాఫియా తీవ్రత ఎంతగా వుందో తెలుస్తున్నది.
- విశాఖలో 6వేల ఎకరాలు అసైన్‌మెంట్ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు.
- కాకినాడ సెజ్ కొట్టేశారు.
- విశాఖలో జె-గ్యాంగ్ 40 నెలల్లో రూ.40 వేల కోట్లు భూములు కబ్జా చేశారు.

విజ్ఞులు, చైతన్యవంతులైన ఉత్తరాంధ్ర ప్రజలు జగన్ అండ్ కో ఆడుతున్న మూడుముక్కలాట వెనుక అసలు ఉద్దేశాలను గమనించి విచ్ఛిన్నపాలకుల కుట్రలను తిప్పికొట్టాల్సిందిగా చైతన్యరథం విజ్ఞప్తిచేస్తోంది.

# జగన్ రెడ్డి కపటనాటకాన్ని ఎండగడతాం!

- జగన్‌రెడ్డి కపటనాటకాన్ని ఎండగడతాం!
- అమరావతి రైతులకు అండగా నిలుద్దాం
- టిడిపి సీనియర్ నేతల నిర్ణయం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గత కొద్దిరోజులుగా మూడురాజధానుల పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఆయన పరివారం ఆడుతున్న కపటనాటకాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు నిర్ణయించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో పార్టీ సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కిమిడి కళావెంకట్రావు, చింతకాయల అయ్యన్న పాత్రుడు, నక్కా ఆనంద్‌బాబు, పర్చూరి అశోక్‌బాబు, పంతగాని నరసింహప్రసాద్ తదితరులు సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. అమరావతి రైతుల పాదయాత్రపై జగన్ అండ్ కో విషంగక్కుతున్న తీరును ముఖ్యనేతలు తీవ్రంగా ఖండించారు. గత మూడున్నరేళ్లలో ఉత్తరాంధ్రలో ఏ అభివృద్ధి కార్యక్రమంపైనా కనీసం నాలుగు ఇటుకలు పెట్టని జగన్ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్రకు ఎవరి హయాంలో మేలు జరిగిందో వివరంగా చెప్పేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సమావేశం అభిప్రాయపడింది. విశాఖలో 40నెలల్లో జగన్ అండ్ కో 40వేలకోట్లకు పైగా చేసిన దోపిడీ, దసపల్లా భూముల కుంభకోణంలో విజయసాయిరెడ్డి పాత్రను జనంలోకి తీసుకెళ్లాలని ముఖ్యనేతలు నిర్ణయించారు. అమరావతి నుంచి అరసవల్లివరకు రైతులు చేస్తున్న మహాపాదయాత్రకు అండగా నిలవాలని, బెదిరింపులకు దిగుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలకు దీటుగా బదులివ్వాలని సీనియర్ నేతలు నిర్ణయించారు.

## వ్యక్తులపై కక్షతో వ్యవస్థలను నాశనం చేయడం దుర్మార్గం

### తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు



అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 10: అధికారంలో ఉన్నవారు వ్యక్తులపై కక్షతో వ్యవస్థలను నాశనం చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ మొదటి నుంచి ఇదే చేస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమరావతికి ప్రతిష్టాత్మకమైన విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యా సంస్థలు వచ్చాయి. మన రాష్ట్రంతోపాటు ఇతరరాష్ట్రాల నుంచి కూడా వేల సంఖ్యలో విద్యార్థులు వచ్చి ఇక్కడ చదువుకుంటున్నారు. అలాంటి సంస్థలు రాజధానిలో ఉండకూడదని కనీసం రోడ్ల సదుపాయం కల్పించకపోవడం, మరమ్మతులు చేయకపోవడం దారుణం. ఆయా సంస్థలకు వెళ్లడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంత ఇబ్బంది పడుతున్నారో ఒక్కసారి ఆలోచించండి. మీ రాజకీయ లక్ష్యాలు ఏమైనా ఉండొచ్చు... కానీ అవి సామాన్యులను సైతం ఇలా ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు. ఇటువంటి ఆలోచనలురాష్ట్రానికి శ్రేయస్కరం కాదని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

## కృష్ణంరాజు కుటుంబానికి బాలకృష్ణ దంపతుల పరామర్శ



హైదరాబాద్: అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇటీవల మరణించిన రెబల్ స్టార్ కృష్ణంరాజు కుటుంబాన్ని నందమూరి బాలకృష్ణ దంపతులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ కృష్ణంరాజుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. రెబల్‌స్టార్ కృష్ణంరాజు మరణించిన సమయంలో ఎన్‌బీకే 107షూటింగ్ నిమిత్తం బాలకృష్ణ టర్కీలో ఉండడం వల్ల కృష్ణంరాజు పార్థివదేహాన్ని చూడటానికి రాలేకపోయారు. ఎన్నో సంవత్సరాలుగా తమమధ్య విడదీయరాని బంధం ఉందని.. నాన్నగారి సమయం నుంచి కృష్ణంరాజుని చూస్తూపెరిగాననీ, బాలకృష్ణ చెప్పారు. ఇండస్ట్రీకి కృష్ణంరాజు చేసిన సేవల్ని బాలయ్య కొనియాడారు. అలాంటి అద్భుతమైన నటుడితో కలిసి నటించే అవకాశం సుల్తాన్..వంశోద్ధారకుడు చిత్రాలతో వచ్చిందన్నారు. కృష్ణంరాజులేని లోటు ఎవరూ పూడ్చలేనిది అన్న బాలయ్య, రెబల్‌స్టార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన చిత్రపటానికి



### ములాయం సింగ్ యాదవ్ మృతికి

## టిడిపి అధినేత చంద్రబాబు సంతాపం

### నేడు అంత్యక్రియలకు హాజరు

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 10: ములాయం సింగ్‌యాదవ్ మరణవార్త తనను ఎంతో బాధించిందని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నాకు అత్యంత ఆప్తుడు, సోదరుడిని ఈరోజు కోల్పోయాను. 4 దశాబ్దాలుగా హుందా రాజకీయాలతో నన్ను ఎప్పుడూ ఆకట్టుకున్న నేత ములాయం. గతంలో ఆయనతో కలిసి పనిచెయ్యడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తన ఆలోచనల ద్వారా లక్షలాది మంది జీవితాలను మార్చిన నేత ములాయం. అఖిలేష్ యాదవ్ సహా కుటుంబ సభ్యులకు, ఉత్తరప్రదేశ్ చంద్రబాబునాయుడు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉత్తరప్రదేశ్?లో మంగళవా రం జరగనున్న ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు చంద్రబాబునాయుడు హాజరవుతారు.

## మూడు రాజధానులపై...

# ఎన్నికలకు వెళ్లే ధైర్యం ఉందా జగన్‌రెడ్డీ?

- ప్రత్యేక హోదా తెస్తామని మోసంచేసినవారు రాజీనామా చేయాలి
- విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర దోపిడీ కోసమే 3 రాజధానులు
- మాట మీద నిలబడిన వారు కాదు, మాట తప్పినవారు రాజీనామా చేయాలి
- విశాఖ కేంద్రంగా జరిగే భూదోపిడీపై సీబీఐ విచారణ జరిపించాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, అక్టోబరు 10 (చైతన్యరథం): తక్షణం శాసనసభను రద్దుచేసి మూడు రాజధానులకు ప్రజల మద్దతుకోరుతూ ఎన్నికలకు వెళ్లేధైర్యం జగన్‌రెడ్డి అండ్ కోకు ఉందాఅని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. మంగళగిరి లోనిపార్టీ జాతీయకార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు,నక్కా ఆనంద్‌బాబులతో కలిసి ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...తన ధనదాహం, భూ దోపిడీ కోసం జగన్‌రెడ్డి వికేంద్రీకరణ ముసుగులో మూడు రాజధానుల జపం చేస్తున్నారు. ఆయన విసిరే పదవుల కోసం ఆశపడుతున్న వైసీపీ నేతలు,పదవులు పోతాయన్న భయంతో బొత్స, ధర్మాన, తమ్మినేని లాంటివారు ఉత్తరాంధ్రవాసుల్ని రెచ్చ గొడుతున్నారు.అమరావతి రైతులపై అవాకులు,చవాకులు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల్లో తనపై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా,దాన్ని పక్కదారి పట్టించడానికి ఏదో ఒక అంశాన్ని తెరపైకి తేవడం ముఖ్యమంత్రికి అలవాటుగా మారింది.ముఖ్యమంత్రిపై, ప్రభుత్వంపై తీవ్రవ్యతిరేకత ప్రజ ల్లో వ్యక్తమవుతోంది. తాను, తన ప్రభుత్వం సాగిస్తున్న దోపిడీ,ప్రజాకంటక పాలన నుంచి ప్రజలు, మీడియా దృష్టి మళ్లించడానికే చేతగాని దద్దమ్మ లైన ముఖ్య మంత్రి,మంత్రులు మూడు రాజధానుల రాగం అలపిస్తున్నారు. వికేంద్రీకరణ జపంచేస్తున్నారు. ఈ సన్నాసులంతా వాస్తవాలు తెలుసుకోవాలి. అసలు పరిపాలనా వికేంద్రీకరణకు ఆద్యుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుసుకోండి. ప్రజల వద్దకు పాలన పేరుతో ప్రజల్ని, ప్రజా ప్రతినిధుల్ని ప్రజలకు చేరువ చేసింది చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలు తమకు సమస్య వస్తే ఎక్కడికి పోవాలో, ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులుపడ్డారు. మండల వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు సుపరిపాలన అందించింది తెలుగుదేశంపార్టీ.సాంకేతికత సాయంతో ప్రజలకు వచ్చిన సమస్యల్ని ఎప్పటికప్పుడు చంద్రబాబు పరిష్కరించారు.అదీ వికేంద్రీకరణ అంటే.కేంద్రప్రభుత్వం స్థానికసంస్థలకు ఇచ్చిన రూ.12 వేలకోట్లను జగన్‌రెడ్డి దారిమళ్లించాడు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో జగన్‌రెడ్డి ప్రాంతాలు, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారు. విభజ నానంతరం ఏర్పడిన



రాష్ట్రానికి రాజధానిలేని సమయంలో నిండు శాసనసభలో రాజధాని ఏర్పాటుపై చర్చించా.అన్నిపార్టీలు,5 కోట్ల ప్రజల ఆమోదంతో అమరావతిని రాజధానిగా ఎన్నుకున్నారు. టీడీపీ ప్రభుత్వంలో శ్రీకాకుళంనుంచి చిత్తూరు వరకు అన్ని జిల్లాలకు వివిధరకాల పరిశ్రమలు వచ్చాయి. మా హయాంలో 5లక్షల ఉద్యోగాలు ఇచ్చామని ఈ ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకుంది.

### విశాఖను పెట్టుబడుల కేంద్రం, ఆర్థిక రాజధానిగా నిలిపాం

అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను, కర్నూలుకు విత్తనాభివృద్ధి కేంద్రాన్ని, మెగాసోలార్ పార్క్‌ను తీసుకొచ్చాం.విశాఖను పెట్టుబడుల కేంద్రంగా నిలిపి, ఆర్థిక రాజధానిగా దేశంలోనే పది అగ్రనగరాల జాబితాలో నిలిపాం.తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్, కోస్తాలో పోర్టులు,పోలవరం నిర్మాణం,కాకినాడకు పెట్రోకెమికల్ ప్రాజెక్ట్.. ఇలా చెప్పుకుంటూ పోతేచాలా ఉన్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఇది. ప్రభుత్వానికి లేని అధికారంతో రాజధాని పేరుతో కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను ప్రజలంతా గమనించాలి. రాజధాని మార్చాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని హైకోర్టు, సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పాయి. సాక్షాత్తూ వైసీపీఎంపీ విజయసాయిరెడ్డి,ఏపీకి మూడు రాజధానులు పెట్టాలనుకుంటున్నామని,అలాచేసే అధికారం ఆ రాష్ట్రానికి ఇవ్వాలని రాజ్యసభలో ప్రైవేట్ బిల్లు పెట్టింది నిజంకాదా?

### సీఎం అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలి

మూడున్నరేళ్లలో చేసిన కుంభకోణాలు,పన్నులతో, బాబాయ్ హత్యతో దేశంలో ఏ ప్రభుత్వంపై రాని వ్యతిరేకత వైసీపీ ప్రభుత్వంపై వచ్చింది.తన అవినీతి,హత్య రాజకీయాలు బయటకు రాకూడదనే జగన్‌రెడ్డి 3రాజధానులు అంటున్నాడు.జగన్‌రెడ్డి నిజంగా మాట మీద నిలబడేవాడు అయితే, తక్షణమే అసెంబ్లీని రద్దు చేసి, మూడు రాజధానుల రిఫరెండంపై ఎన్నికలకు వెళ్లాలి. ప్రజలు ఆయనఆలోచనలు అంగీకరించి ప్రజలు గెలిపిస్తే, తాముకూడా వారు చెప్పినట్లే నడుస్తాం. 2019 లో అమరావతే రాజధాని అని టీడీపీ ఎన్నికలకు వెళ్లింది. 2024లో కూడా అలానే వెళ్తుంది. మాట్లాడితే నన్ను రాజీనామా చేయమని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. అమరావతిని అంగుళం కూడా కదిలించమని, రాజధాని అభివృద్ధి చేసి ఉద్యోగాలు, పరిశ్రమలు తీసుకొస్తామని చెప్పింది మీరా? మేమా? నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న మంత్రులు బొత్స, ధర్మాన, స్పీకర్ తమ్మినేని అధికారం ఉంటే ఒకలా, లేకపోతే మరోలా మాట్లాడతారు.ఉత్తరాంధ్రకు జగన్‌రెడ్డి అన్యాయం చేసినప్పుడు, కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించినప్పుడు ఆ ప్రాంత వైసీపీ నేతలకు రాజీనామాలు గుర్తు రాలేదా?

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను జగన్‌రెడ్డి నాశనం చేసినపుడు మంత్రులు ఎందుకు రాజీనామా లు చేయలేదు? 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తానన్న వ్యక్తి, ఇప్పుడు మోదీ ముందు నోరెత్తని దుస్థితిలో ఉన్నాడు. హోదా తీసుకురాలేని వారు, రైల్వేజోన్ సాధించలేని అసమర్థులు రాజీనామా లు చేయాలి. మంత్రి పదవి ఇవ్వక ముందు ధర్మాన నోటికి ప్లాస్టర్ వేసుక్కూర్చున్నాడు. ఇదే ధర్మాన, బొత్స సత్యనారాయణ గతంలోకాంగ్రెస్‌లో ఉన్నప్పుడు జగన్ రెడ్డిని, ఆయన కుటుంబాన్ని ఏమన్నారో ప్రజలకు తెలియదా? చంద్రబాబు ఉత్తరాంధ్రకు తీసుకొచ్చిన ప్రాజెక్టులన్నీ జగన్ ధనదాహంతో, అవినీతితో ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వాస్తవం కాదా? విశాఖ నగరాన్ని ఐటీ కేంద్రంగా తీర్చిదిద్ది, మెట్రో కారిడార్, మెడ్ టెక్ జోన్, లులూ గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అదానీ డేటాసెంటర్,ఫిన్ టెక్ వ్యాలీ, మిలీనియం ఐటీ టవర్స్ తీసుకొచ్చింది టీడీపీ ప్రభుత్వం కాదా? విశాఖలో మూడుసార్లు సీఐఐ సమ్మిట్ నిర్వహించాం.

### అమరావతి రైతులు దైవదర్శనానికెళితే మీకెందుకు నొప్పి?

అమరావతి రైతులు పాదయాత్రగా దైవ దర్శనానికి వెళ్తే మీకెందుకు నొప్పి? పైసా తీసుకోకుండా రాజధానికి భూములివ్వడం రైతులు చేసిన తప్పా? మూడేళ్లు మంత్రిగా ఉన్న బొత్స విశాఖపట్నానికి, ఉత్తరాంధ్రకు ఏం చేశాడు? కాంగ్రెస్, వైసీపీలలో ఏ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా బొత్స, ధర్మాన మంత్రులుగా ఉన్నారు. సంవత్సరాల తరబడి మంత్రులుగా ఉన్న వాళ్లు ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టారో చెప్పాలి.

### జగన్‌రెడ్డి గ్యాంగ్ భూకబ్జాలపై సీబీఐ విచారణ జరిపించాలి

విశాఖలో జగన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ 40వేల ఎకరాలు అన్యాయంగా కొట్టేశారు. ఏజెన్సీ ప్రాంతాలను కొల్లగొడుతూ, విలువైన బాక్సైజ్ ఖనిజాన్ని లూటీ చేస్తున్నారు. దసపల్లా భూములు, 22(ఏ)లోని భూములు, రుషికొండ, పంచ గ్రామాల భూముల్ని, గంగవరం పోర్టుని మాయం చేశారు. వీటికి సంబంధించి విజయ సాయిరెడ్డి సమాధానం చెప్పాలి. వైసీపీ భూకబ్జాలు, దోపిడీ చూసి విశాఖలోని ప్రజలు నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నారు. ఉత్తరాంధ్రపై వాలిన వైసీపీ రాబందుల్ని తరిమికొట్టి,ఆ ప్రాంతాన్ని రక్షించుకోవ లసిన బాధ్యత ఆప్రాంత వాసులందరిపై ఉంది. వైసీపీ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేసి, 5 లైన్ల రోడ్లు వేసి, పరిశ్రమలు తెచ్చి వారి పనితనం చూపించాలి. కొత్త రాజకీయ డ్రామాలో భాగంగా వైసీపీ పేటీఎం బ్యాచ్, జగన్‌రెడ్డి వీరాభిమానులు నాన్ పొలిటికల్ జేఏసీని ఏర్పాటుచేశారు.ఉత్తరాంధ్ర వాసులంతా సేవ్ ఉత్తరాంధ్ర నినాదంతో వైసీపీ రాబందుల నుంచి మన ప్రాంతాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఉత్తరాంధ్రలోని వెనుకబడిన జిల్లాలకు టీడీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులుతీసుకొచ్చింది. అభివృద్ధి చేయడం చేత గాక,మూడు రాజధానుల రాగంఆలపిస్తున్న జగన్‌రెడ్డి తక్షణమే అసెంబ్లీని రద్దుచేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

### రాజధాని నిర్మిస్తామంటేనే...

# అమరావతి రైతులు భూములిచ్చారు!

నెల్లూరు(చైతన్యరథం), అక్టోబర్ 10: వైసిపి ప్రభు త్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత చూసి మంత్రులు, వైసిపి ఎమ్మెల్యేలకు మతిభ్రమించిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు,మాజీమంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సాక్షాత్తు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేసిన అమరావతిపై అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. అమరావతిలో రాజధా ని కడతామంటేనే రైతులు భూములిచ్చారు. ఆనాడు అధికార, ప్రతిపక్షాలు కలిసినిండు సభలో ఒప్పుకుం టేనే రైతులు భూములివ్వడానికి అంగీకరించారని చెప్పారు. అమరావతిలో రాజధాని కడతామని చెప్పడం వల్లే కృష్ణా, గుంటూరు జిల్లాలో వైసీపీ ఎక్కువ సీట్లలో గెలిచిందన్నారు. ధర్మశ్రీ రాజీనామా కాదు.. కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్యేలు, మంత్రులను రాజీనామా చేసి ఎన్నికలకు రమ్మనండి.. ఎవరేమిటో



తేలిపోతుందని సవాల్ చేశారు. విశాఖలో సగానికి పైగా పరిశ్ర మలు వెనక్కు వెళ్లిపోయాయి. దమ్ముంటే 30 మందికి పైగా ఉన్న లోక్ సభ, రాజ్యసభ వైసీపీ ఎంపీలు కలిసి విశాఖలో రైల్వే జోన్ తీసుకురండి. మూడు రాజదా నుల తర్వాత సౌత్ ఆఫ్రికాలో పరిస్థితులు చూసుకొని మాట్లాడాలి. రైతుల పాదయాత్రపై పిచ్చి ప్రేలాపనలు మాను కోవాలి. రాజధాని కుప్పంలోనో, నారావారి పల్లిలోనో పెట్టుకుంటే ఏడవండి. రాష్ట్ర నడిబొడ్డులో నిర్మిస్తున్న రాజధానిపై మీకున్న కష్టమేంటో చెప్పాలి. చంద్రబాబు నాయుడు హయాంలో వచ్చిన 10 కేంద్ర సంస్థలను రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఇప్పటికే విశాఖలో భూకుంభకోణంలో 40 వేల కోట్లు అవినీతి జరిగింది. ఈ ప్రభుత్వం కంటే బ్రిటిష్ ప్రభుత్వమే మేలు అన్నట్టుంది. మంత్రులు రాజీనామా చేసి విశాఖలో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకోండి.సున్నితమైన అమరావతి రాజధానితో ఆట లాడి అభాసు పాలుకావద్దు.. కావాలంటే రోజమ్మతో మాట్లాడుకుని జబర్దస్తలో మూడు రాజధానుల స్కిట్ వేసుకోవాలని చంద్రమోహన్ రెడ్డి సలహా ఇచ్చారు.

# రాష్ట్రంలో నానాటికీ దిగజారుతున్న విద్యా వ్యవస్థ

## మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆందోళన

అమరావతి, అక్టోబరు 10 (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నానాటికీ దిగజారుతోందని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...రాష్ట్రంలో అన్నింటావెనుకబాటు తన మే నెలకొనివుంది. 10వ తరగతి పరీక్షా ఫలితాలే అందుకు నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల్లో సెప్టెంబరు 30 నాటికి జరిగిన అడ్మిషన్ల ప్రకారం నాలుగున్నర లక్షల మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరలేదు. 2,50,000 మంది విద్యార్థులు బడి బయటే ఉన్నారు. 53 వేల మంది విద్యార్థులను బడిలో చేర్చామని, మిగి లిన విద్యార్థులను చేర్పించాలని కలెక్టర్‌లకు ఆదేశాలి చ్చామని సీఎం అన్నారు. అన్నీ తప్పుడు సమాచారమే ఇచ్చారు. ఈ తప్పుడు సమాచారం దేనికి సంకేతాలో సీఎం చెప్పాలి. సీఎం బటన్ నొక్కుడు కార్యక్రమాల్లో ఆర్భాటం ఎక్కువ, ఆచరణ తక్కువ.

### సీఎం స్థానంలో ఉండి అసత్యాలా?

ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి అసత్యాలు మాట్లాడటం తగునా? అసత్యాలను కప్పిపుచ్చడానికి పొంతనలేని లెక్కలు చెబుతున్నారు. విద్యా వ్యవస్థ గురించి ప్రభుత్వ పెద్దలు మాట్లాడటం హాస్యాస్పదం. విద్యా వ్యవస్థలో అభివృద్ధి లేకున్నా ఉన్నట్లు చెబుతు న్నారు. వరల్డ్ బ్యాంకు నుంచి నిధులు తెచ్చామని గొప్పలు చెబుతున్నారు. జనవరి 31, 2022న ప్రభు



త్వం విడుదల చేసిన జీవోలో ఎటువంటి నిబంధనలు లేకుండానే మా ప్రగతిని చూసి వరల్డ్ బ్యాంకు విద్యా వ్యవస్థకు నిధులు ఇచ్చిందని పేర్కొనడం హాస్యాస్ప దం. 25సంవత్సరాల అనుభవజజ్ఞులు ఇలా మాట్లాడ టంలో అర్థంలేదు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు.వాస్తవాలను వక్రీకరించారు. సత్యాలను అస త్యాలుగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వం సాధించిన ప్రగతి శూన్యం. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హ యాంలో సమగ్ర శిక్ష అభియాన్, సర్వశిక్ష అభియాన్ తదితర కార్యక్రమాలు కేంద్రం, విదేశీ సహాయంతో దిగ్విజయంగా జరిగాయి. 250 మిలియన్ డాలర్లు వైసీపీ సాధించిన ప్రగతిని చూసిఇవ్వలేదు. గత తెలు గుదేశం ప్రభుత్వ హయాంలో సాధించిన ప్రగతిని చూసి వరల్డ్ బ్యాంకు విద్యావ్యవస్థకు నిధులిచ్చింది. సాల్ట్ పథకం ద్వారా నాడు నేడు పథకానికి నిధులు ప్రభుత్వం ఖర్చుపెడుతున్నట్లు చెప్పుకుంటోంది. బాధ్య తాయుతమైన సీఎం తప్పుడు మాటలు మాట్లాడుతు న్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లోనూ అసత్యాలే. ఏ ప్రసంగంలో సీఎం నోరు ఇప్పినా అన్నీ అబద్ధాలే. పింక్ డైమెండ్ మొదలుకొని డీఎస్పీ పోస్టులను ఒక్క కులానికే కట్టబెట్టారని దుష్ప్రచారం చేయడం వరకు జగన్ అన్నీ అబద్ధాలే చెబుతున్నారు.

### అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. అసత్యా లనే కొనసాగిస్తున్నారు. సీఎం స్థానానికి ఉన్న ఔన్న త్యాన్ని దిగజార్చారు. 2018లో ప్రాథమిక విద్యాకు సంబంధించి కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ కొన్ని గణాంకాలు విడుదల చేసింది. టీడీపీ హయాం లో అడ్మిషన్లు తక్కువగా జరిగాయని, వైసీపీ హయాం లో ఎక్కువగా జరిగాయని మాట్లాడటం పచ్చిఅబద్ధం. పెళ్ళి కానుక కార్యక్రమ ప్రారంభంలో మాట్లాడినవన్నీ అబద్ధాలే. గత పాలకుల హయాంలో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో తక్కువ అడ్మిషన్లు జరిగాయనేది అబద్ధం. రాష్ట్రంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉంది. మూడున్నర సంవత్సరాల్లో విద్యా శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులు అతి తక్కువ. నాడు నేడు పేరుతో వైసీపీ నాయకులు నిధు లను దోచుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల్లో చేరడా నికి విద్యార్థులు విముఖత చూపుతున్నారు. ఇంగ్లీష్ మీడియంకు టీడీపీ వ్యతిరేకమని దుష్ప్రచారం చేస్తు న్నారు. జగన్‌రెడ్డి చేతగానితనంతోనే విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని కూన రవికుమార్ మండిపడ్డారు.

# అన్నక్యాంటీన్లకు కువైట్ టిడిపి చేయూత!



కువైట్ (చైతన్యరథం), అక్టోబర్ 10: సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లనే మూలసిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన అన్న నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ఆపన్నుల ఆకలి తీర్చేందుకు గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ ను వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా రద్దుచేసింది. అధికారంతో సంబంధం లేకుండా ప్రజాసేవలో నిమగ్నమైన తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సొంత నిధులతో అన్నక్యాంటీన్లను నిర్వహిస్తూ ఆకలిగొన్న పేదల కడుపునింపుతున్నారు. కుప్పంతో సహా వివిధ ప్రాంతాల్లో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల ఎన్ ఆర్ఐ టిడిపి కువైట్ విభాగం తమవంతు సహకారం అందిస్తోంది. కువైట్ విభాగం అధ్యక్షుడు అక్కిలి నాగేంద్రబాబు నేతృత్వంలో కుప్పం బస్టాండ్ వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ లో అన్నదానానికి 20రోజులుగా తమవంతు సహకారం అందిస్తున్నారు. ఇప్పటివరకు కుప్పంలో 20రోజులు, మంగళగిరిలో 7రోజులు, పాలకొల్లులో 4రోజులు, సత్తెనపల్లిలో 3రోజులు, తెనాలిలో 2రోజులు... మొత్తం 5 అన్నక్యాంటీన్లలో 36రోజుల అన్నదానానికి కువైట్ టిడిపి సహకారం అందించిందని నాగేంద్రబాబు తెలిపారు. పేదప్రజలకు పట్టెడన్నం పెట్టడం బాధ్యతగా భావించి అన్న క్యాంటీన్లకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు కువైట్ టిడిపి






ఉపాధ్యక్షులు రహమతుల్లా షేక్, ప్రధాన కార్యదర్శి మల్లి మరౌతు తెలిపారు. వెంకట్ కోడూరి (గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు), రాచూరి మోహన్ (కోశాధికారి), వెలిగండ్ల శ్రీనివాసరాజు (సోషల్ మీడియా ఇంచార్జ్), రాణి చౌదరి (మహిళా అధ్యక్షురాలు), రమేష్ కొల్లపనేని (పర్వనియా గవర్నరేట్ కోఆర్డినేటర్, వారి కమిటీ సభ్యులు ), మల్లె హేమంత రాయల్ (జహరా గవర్నరేట్ కోఆర్డినేటర్ వారి కమిటీ సభ్యులు), ముష్తాక్ ఖాన్(అసమా గవర్నరేట్ కోఆర్డినేటర్, వారి కమిటీ సభ్యులు), రెడ్డియ్య చౌదరి (హవల్లి గవర్నరేట్ కోఆర్డినేటర్ వారి కమిటీ సభ్యులు) తదితరులు అన్నక్యాంటీన్ల నిర్వహణకు తమవంతు సాయం అందిస్తున్నారని కువైట్ టిడిపి తెలిపింది.




# ఉత్తరాంధ్రలో అలజడులకు వైసిపి కుట్ర!

**ఎన్ఆర్ఐ టిడిపి సౌతాఫ్రికా అధ్యక్షుడు పారా రామకృష్ణ**

సౌతాఫ్రికా: ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో వైసిపి అలజడులు సృష్టించాలని చూస్తోందని ఎన్ఆర్ఐ టిడిపి సౌతాఫ్రికా అధ్యక్షుడు పారా రామకృష్ణ దుయ్యబట్టారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... రాజీనామాల డ్రామాతో వైసీపీ రాక్షస రాజకీయం చేస్తోందన్నారు. వైసిపి దుష్టచర్యలతో ఏపీలో పెట్టుబడులకు ఎస్.ఆర్.ఐ.లు వెనుకంజ వేస్తున్నారని అన్నారు. స్టీల్ ప్లాంట్, రైల్వేజోన్ వంటి వాటిని సాధించేందుకు వైసీపీ ఎమ్మెల్యేలు రాజీనామాలకు సిద్ధపడితే ఉత్తరాంధ్ర ప్రజలు హర్షించేవారు. కాని అలా కాకుండా ఓ తుగ్లక్ నిర్ణయాన్ని సమర్థిం చేందుకు రాజీనామాల పేరుతో రాక్షస రాజకీయం చేస్తున్నారని అన్నారు. మూడు రాజధానులు అంటున్న జగన్‌రెడ్డి.. మూడు ప్రాంతాల్లో మూడున్నరేళ్ల పాలనలో ఎక్కడైనా ఒక్క ఇటుక అయినా వేశారా? ఏ



ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయలేదు. ఆఖరికి ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జ్ ని ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వారిని వేయలేదంటే ఇదా వైసీపీ నాయకులకు ఉత్తరాంధ్ర మీద ఉన్న ప్రేమ? కేవలం ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టానికి ఉత్తరాంధ్ర జేఏసీని ఏర్పాటు చేశారు. మూడు రాజధానులు సాధ్యం కాదని హైకోర్టు తేల్చి చెప్పింది. రాజధాని నిర్ణయించే హక్కు రాష్ట్రానికి లేదని రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి అడిగిన ప్రశ్నతో తేటతెల్లమైనా మూడు రాజధానులంటూ హడావుడి చేయడం సిగ్గుచేటు. అమరావతే రాజధాని అని ప్రస్తుత ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు, మంత్రులు ఎన్నికల ముందు చెప్పారు. విశాఖ రాజధానిగా వస్తుందని అప్పుడెందుకు చెప్పలేదు? జగన్ రెడ్డి ఇక్కడే ఇళ్లు కూడా కట్టుకున్నా అని అమరావతి ప్రాంత ప్రజల్ని నమ్మించారు. ఇప్పుడు అమరావతికి భూములిచ్చిన రైతుల్ని ద్రోహులు, చోరులు అంటూ తీవ్ర పదజాలంతో దూషించడం తగదని పారా రామకృష్ణ హితవు పలికారు.

# గ్రామ సమస్యలపై సర్పంచ్ వినూత్న నిరసన



తూర్పుగోదావరి జిల్లా (నిడదవోలు): అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా.. తమ గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు సర్పంచ్ నరేంద్రబాబు వినూత్న నిరసన చేపట్టారు. స్పందన కార్యక్రమానికి సర్పంచ్, ఉపసర్పంచ్, మరో ఇద్దరు వార్డు సభ్యులు అర్ధ నగ్నంగా వెళ్లి... తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఏడాదికాలంగా తమ గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదని.. అధికారులు పట్టించుకోవడంలేదని తూర్పుగోదావరి జిల్లాలోని తాడిపర్రు సర్పంచ్ నరేంద్రబాబు వినూత్న రీతిలో స్పందన కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేశాడు. సర్పంచ్, ఉపసర్పంచ్, మరో ఇద్దరు వార్డు సభ్యులు అర్ధనగ్నంగా కార్యాలయానికి వచ్చి తహసీల్దార్కు తమ మొర విన్నవించుకుంటూ వినతి పత్రం అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామ సర్పంచ్ నరేంద్రబాబు గ్రామంలో శ్మశాన వాటిక డంపింగ్ యార్డ్, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఏడాది గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోగా.. అధికారులు సాకులు చెప్పడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో శ్మశాన వాటిక డంపింగ్ యార్డ్ విస్తరణపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్లకు స్పందన కార్యక్రమంలో వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు అన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు తొమ్మిది వినతి పత్రాలు సమర్పించామని చెప్పారు. రహదారులు లేకపోవడంతో తమ గ్రామంలో గడిచిన ఏడాదిన్నర కాలంలో 11 ప్రమాదాలు జరిగాయని వివరించారు.




## 14న అన్ స్టాపబుల్-2 తొలి ఎపిసోడ్

### ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఆసక్తి

అమరావతి: నందమూరి బాలకృష్ణ అన్స్టాపబుల్ రెండో సీజన్ తొలి ఎపిసోడ్కు గెస్టా తెదేపా అధినేత చంద్రబాబునాయుడు హాజరైన కార్యక్రమం ఈనెల 14వతేదీన ఆహాలో ప్రసారం కానుంది. ఈ విషయాన్ని ఆహా సంస్థ అధికారికంగా తెలియజేసింది. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుతో బాలకృష్ణ వ్యాఖ్యాతగా నిర్వహించే తొలి ఎపిసోడ్పై ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తి నెలకొంది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ.. 'టు లెజెండ్స్.. వన్ సెన్సేషనల్ ఎపిసోడ్' అంటూ ఆహా సోషల్ మీడియా వేదికగా తెలిపింది. తొలి సీజన్లో మోహన్‌బాబు, నాని, బ్రహ్మానందం, అనిల్ రావిపూడి, బోయపాటి శ్రీను, తమన్, రాజమౌళి, కీరవాణి, అల్లు అర్జున్, సుకుమార్, రవితేజ, రానా, విజయ్ దేవరకొండ, పూరీ జగన్నాథ్, మహేశ్‌బాబు తదితరులు పాల్గొని వ్యక్తిగత, వృత్తి పరమైన ఎన్నో విశేషాలు పంచుకున్నారు. అలాంటిది ఇప్పుడీ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, బాలకృష్ణకు బావ అయిన చంద్రబాబు వెళ్లడం వల్ల అంతటా ఆసక్తి నెలకొంది.

# అల్లర్లను ప్రేరేపించే విధంగా మంత్రుల ప్రకటనలు

- అమరావతి రైతులను బెదిరించేవారిపై కేసులు నమోదు చేయాలి
- డీజీపీకి హైకోర్టు న్యాయవాది గూడపాటి లేఖ

అమరావతి, అక్టోబరు 10 (చైతన్యరథం): ప్రాంతీ య విభేదాలు సృష్టించి అల్లర్లను ప్రేరేపించేవిధంగా ప్రకటనలు చేస్తున్న మంత్రులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. అమరావతి రైతులను బెదిరించే వారిపై కేసులు నమోదు చేయాలని కోరుతూ సోమవారం ఆయన డీజీపీకి లేఖ రాశారు. అమరావతి నుంచి అరసవెల్లి వరకు పాదయాత్ర చేస్తున్న రైతుల పై ఉసిగొల్పేవిధంగా, అల్లర్లను ప్రేరేపించాలనే దురాగ్రహ ఉద్దేశ్యంతో వైసీపీ నాయకులు ప్రకటనలు చేస్తు న్నట్లు తెలిపారు. రెండు ప్రాంతాల శత్రుత్వం, ద్వేష భావం పెరిగేవిధంగా వారి మాటలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల పాదయాత్రపై దుష్ప్రచారం చేస్తు న్నట్లు తెలిపారు. నేరపూరిత స్వభావంతో బెదిరింపు లకు పాల్పడుతున్న మంత్రులు బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, అంబటి రాంబాబు, ఉమాశంకర్ గణేష్, గుడివాడ అమరనాథ్, ధర్మాన ప్రసాదరావు, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తదితరులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిపై కేసులు నమోదు చేసి, అల్ల ర్లు సృష్టించేవిధంగా వ్యాఖ్యలు చేయకుండా నిరోధిం చాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు ఆయా పోలీస్‌స్టేషన్లకు జారీ చేయాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొట్టేవిధంగా, హింసను ప్రేరే పించే విధంగా వారు మాట్లాడుతున్నట్లు ఆయన డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి రైతుల పాదయాత్రకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతిచ్చినట్లు గుర్తుచేశారు.

### నాకు ఏం జరిగినా

# సిఎం జగన్ దే బాధ్యత

### వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి

కడప జిల్లా (పులివెందుల): నాకు ప్రాణహాని ఉంది... నాకు ఏం జరిగినా సీఎం జగన్‌దే బాధ్యత అని వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్త గిరి పేర్కొన్నారు. సోమవారం దస్తగిరి కడప ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. తనకు కేటాయించిన గన్ మెన్లను ఉన్న పళంగా మార్చారని ఆయన ఆరోపిం చారు. వైసీపీ నేతలు తనపై వరుసగా కేసులు పెట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన విజ్ఞప్తులను కడప ఎస్పీ పట్టించుకోవడం లేదని దస్తగిరి తెలిపారు. వైసీపీ నేత, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన ఆయన మాజీ డ్రైవర్ దస్తగిరి సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన తర్వాత వైసీపీ నేతలు తనను లక్ష్యంగా చేసుకుని వరుసగా కేసులు పెట్టిస్తున్నారని అతడు ఆరోపించా డు. ఈ క్రమంలో తనకు ప్రాణహాని ఉందని, తన ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లినా సీఎం జగన్ బాధ్యత వహించాలని అతడు పేర్కొన్నాడు. తనకు భద్రత కల్పించాలని కడప ఎస్పీకి దస్తగిరి విజ్ఞప్తి చేశాడు. సీబీఐ ఏఎస్పీ రాంసింగ్ సూచనల మేరకే తాను ఎస్పీ కార్యాలయానికి వచ్చానని తెలిపాడు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తనకు కేటాయించిన గన్‌మన్లను మార్చారని అతడు ఆరోపించాడు. తనకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో, సరైన భద్రత కల్పించాలన్న విషయంపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కడప ఎస్పీ పట్టించుకోవడం లేదని దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశాడు.

జాతీయం

NATIONAL NEWS

# ములాయం సింగ్ యాదవ్ కన్నుమూత

## 3 సార్లు సీఎం, 7 సార్లు ఎంపీ, 10 సార్లు ఎమ్మెల్యే!



న్యూఢిల్లీ, అక్టోబరు 10: సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ములాయం సింగ్ యాదవ్(82) అలియాజ్ నేతాజీ గురుగ్రామ్ నగరంలోని మేదాంత అస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం కన్నుమూశారు. ములాయం సింగ్ తీవ్ర అనారోగ్యంతో ఆగస్టు 22న ఈ అస్పత్రిలో చేరారు. ఉత్తరప్రదేశ్ లోని ఇటావా జిల్లా సైఫాయ్ గ్రామంలో 1939 నవంబరు 22న మూలాయం జన్మించారు. ములాయం తన 55 ఏళ్ల రాజకీయ జీవితంలో యూపీకి మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా కూడా ఈయన పనిచేశారు.

1967లో 28 ఏళ్ల వయసులోనే తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ములాయం మొత్తం 10సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రికార్డు నెలకొల్పారు. ప్రస్తుతం మెయిన్‌పురి ఎంపీగా ఉన్న ఆయన మొత్తం ఏడు సార్లు ఎంపీగా గెలిచారు. ములాయం మొదటి భార్య మాలతీదేవి కుమారుడు అఖిలేష్ యాదవ్ కాగా, రెండో భార్య సాధన కుమారుడు ప్రతీక్ యాదవ్ లోహియా. ములాయం మొదట రెజ్లర్‌గా తన ప్రతిభ కనపరిచి, తరువాత రామ్ మనోహర్ లోహియా, మధు లిమాయే, కర్పూరీ ఠాకూర్, రాజ్ నారాయణ్ తదితరుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారు. 1989లో తొలిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. 1992లో రామ్ మనోహర్ లోహియా విలువలపై సమాజ్ వాదీ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 1993లో, 2003లో ముఖ్యమంత్రిగా ఎంపికయ్యారు.

### గాలి జనార్దన్‌రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేత

#### నెల రోజులు బళ్లారిలో ఉండేందుకు అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 10:కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డికి సుప్రీం కోర్టులో సోమవారం చుక్కెదురైంది. గనుల అక్రమ తవ్వకాల కేసులో బెయిల్ నిబంధనలు సడలించాలని దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టాలని హైదరాబాదు సీబీఐ కోర్టును ఆదేశించింది. రోజువారీ విచారణ చేపట్టాలని, 6 నెలల్లో విచారణ పూర్తిచేయాలని కూడా తెలిపింది. అయితే,గాలి జనార్దన్‌రెడ్డి బళ్లారిలో నెల రోజులే ఉండేందుకు సుప్రీం కోర్టు అనుమతిస్తూ కొంత ఊరటకలిగించింది. జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ కృష్ణ మురారిలతోకూడిన ధర్మాసనం ఈఉత్తర్వులు జారీ చేసింది.

జనార్దన్‌రెడ్డి కూతురుకు ఓఆడ శిశువు జన్మించింది. మనవరాలిని చూసేందుకుజనార్దన్‌రెడ్డి బళ్లారిలో నవంబరు 6వరకు ఉండేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. మైనింగ్ కేసు విచారణ నవంబరు 9లోపల పూర్తిచేయాలని ధర్మాసనం సీబీఐ ప్రత్యేక కోర్టును ఆదేశించింది. 2015 నుంచి బెయిల్‌పై ఉన్న జనార్దన్ రెడ్డి కర్నాటకలోని బళ్లారి, ఏపీలోని అనంతపురం, కడప వెళ్లకూడదన్న నిషేధం ఉంది.

# ఉత్తరాదిని వణికిస్తున్న భారీ వర్షాలు

### యూపీలో 12 మంది మృతి

న్యూఢిల్లీ: ఉత్తర భారతాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో కుంభవృష్టి కురుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని 12 జిల్లాల్లో 650 గ్రామాలను వరదలు ముంచెత్తుతున్నాయి. రాష్ట్రంలోని దాదాపు 5.8 లక్షల మంది ప్రజల జీవితాలపై భారీవర్షాల ప్రభావం పడింది. భారీ వర్షాలవల్ల యూపీలోని పలు ప్రాంతాల్లో 12మంది మరణించారు. ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం సాయంత్రం 5 గంటల మధ్యకురిసిన భారీవర్షాల కారణంగా ఏడు జిల్లా ల్లో మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర సహాయ కమిషనర్ ప్రభు నాథ్‌సింగ్ తెలిపారు. వరదలు సంభవించిన జిల్లాల్లో సహాయక చర్యలు చేప ట్టాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారుల ను ఆదేశించారు. మరో 24గంటలు వర్షాలు విస్తారం గా కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎం డీ) వెల్లడించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా నాలుగు రోజుల నుం చి వర్షాలు కురుస్తున్నాయి. భారీవర్షాలతో రోడ్లు జల మయం అయ్యాయి. ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం ఏర్ప డింది. పోటెత్తిన వరదతో ఢిల్లీలో జనజీవనం అస్తవ్య స్తమైంది. అక్టోబరులో ఇప్పటివరకు ఢిల్లీలో 121.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది గత 16 ఏళ్ల లో ఈనెలలో రెండవ అత్యధిక వర్షపాతం అని భారత వాతావరణశాఖ గణాంకాలు తెలుపుతున్నాయి.



### స్వచ్ఛమైన గాలి పీల్చుకున్న ఢిల్లీ

అయితే, ఈ వర్షాల వల్ల ఢీల్లీకి ఒక మేలు జరిగింది. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 2020 ఆగస్టు 31తరువాత ఢిల్లీ సోమవారం అత్యంత స్వచ్ఛమైన గాలిని పీల్చింది.

సెంట్రల్ పొల్యూ షన్ కంట్రోల్ బోర్డ్ (సీపీసీబీ) డేటా ప్రకారం, నగరం లో 24గంటల సగటు గాలి నాణ్యత సూచిక(ఏక్యూ ఐ) సాయంత్రం 4గంటలకు 44గా ఉంది. ఆదివారం 48, శనివారం 56, శుక్రవారం 55గా నమోదైంది. ఆగస్టు 31, 2020న రాజధాని 24 గంటల సగటు ఏక్యూఐ 41గా నమోదైంది. భారీ వర్షాలతో లక్నో, నోయిడా, ఘజి యాబాద్, కాన్పూర్, ఆగ్రా, అలీఘఢ్ నగరా ల్లో పాఠశాలు, విద్యా సంస్థలకు ఈనెల 12 వరకూ సెలవులు ప్రకటించారు. దక్షిణాదిన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోనూ అక్టోబరు 11 వరకూ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.




## రష్యాదాడులు అమానుషం

### అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఖండన



వాషింగ్టన్: ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడుల అత్యంత క్రూరత్వాంతో కూడుకున్నవని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా ఖండించారు. ఉక్రెయిన్ అంతటా ఈరోజు రష్యా క్షిపణి దాడులను అమెరికా తీవ్రంగా ఖండిస్తోందని బిడెన్ ఒక ప్రక టనలో తెలిపారు. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ చేస్తున్నది చట్టవిరుద్ధమైన యుద్ధం...వారు ఉక్రెయిన్‌పై పూర్తి క్రూరత్వాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.

ఈ దాడులు అమయాక పౌరులను చంపాయి, గాయపరిచాయి, సైనిక ప్రయోజనం లేకుండా లక్ష్యాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఉక్రేనియన్ ప్రజలపై పుతిన్ చట్టవిరుద్ధమైన క్రూరత్వాన్ని వారు మరోసారి ప్రదర్శించారని అన్నారు. ఈ దాడులు ఉక్రెయిన్ ప్రజలతో ఎంతకాలం పాటు నిలబడాలన్న మా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు అన్నారు.



## రష్యా 86క్షిపణులను ప్రయోగించింది!

### 10మంది పౌరులు మరణించారు ◆ ఉక్రెయిన్ మిలటరీ వెల్లడి

కీవ్: రష్యా తాజాగా ఉక్రెయిన్‌లోని 11 ప్రాంతాల్లో 86క్షిపణులు ప్రయోగించి, 10మంది పౌరులను పొట్టనబెట్టుకుందని ఉక్రెయిన్ తెలిపింది. రాజధాని కీవ్ లోని 8 ప్రాంతాల్లో రష్యా దాడులకు తెగబడిందని, వందలాది పౌరులు నిరాశ్రయులయ్యారని ఉక్రెయిన్ మిలటరీ తెలిపింది.

యుద్ధం తీవ్రమైన నేపథ్యంలో సోమవారం ఉదయం, రక్షణ మంత్రిత్వ శాఖ సలహా మేరకు పుతిన్ తన భద్రతా మండలితో సమావేశమయ్యారు.

ఉక్రెయిన్ అంతటా పౌరులకు వ్యతిరేకంగా రష్యా దాడులు యుద్ధ నిర్వహణలో అవాంఛనీయ పోకడలను సూచిస్తున్నాయని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అన్నారు. ఉక్రెయిన్ మొత్తం భూభాగంపై పౌరులకు వ్యతిరేకంగా రష్యా ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఈ యుద్ధం యొక్క స్వభావంలో తీవ్ర మార్పు అని మిస్టర్ మాక్రాన్ ఫ్రాన్స్ లోని మాయెన్ ప్రాంతానికి పర్యటన సందర్భంగా విలేకరులతో అన్నారు.

పుతిన్ మిత్రుడైన బెలారసియన్ నాయకుడు అలెగ్జాండర్ లుకాషెంకో మాట్లాడుతూ మాస్కోతో ఉమ్మడి దళాలను మోహరించే ప్రణాళికలను ప్రకటించిన తర్వాత లిథువేనియా, పోలాండ్, ఉక్రెయిన్‌లు బెలారసియన్ రాడికల్స్ ఉగ్రవాద దాడులకు శిక్షణ ఇస్తున్నాయని చెప్పారు. లిథువేనియా, పోలాండ్ యూరోపియన్ యూనియన్ నాటో(నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సభ్యులుగా ఉన్న మూడు దేశాలు బెలారస్‌తో సరిహద్దును పంచుకుంటాయి. ఉక్రెయిన్‌లోని పౌరులపై రష్యా క్షిపణి దాడులు చేయడం యుద్ధనేరమని ఈయు విశ్వసిస్తోందని కూటమి విదేశాంగ విధాన చీఫ్ జోసెప్ బోరెల్ ప్రతినిధి తెలిపారు.

# ఇరుదేశాలకు తీవ్రనష్టం కలిగిస్తున్న యుద్ధం

-రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అంతర్జాతీయ సమాజం ఆందోళన

న్యూయార్క్ : రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ఇరు దేశాల్లో తీవ్ర నష్టం కలిగించింది. ముఖ్యంగా ఉక్రెయిన్ దేశం అతలాకుతలం అయ్యింది. ఎప్పుడు కోలుకుంటుందో కూడా చెప్పలేని పరిస్థితి. ఒకానొక సమయంలో ఉక్రెయిన్ దేశంలో మృతదేహాల కుప్పలను చూసి.. అంతర్జాతీయ సమాజం భయాందోళన వ్యక్తం చేసింది.అంతటి భయానక పరిస్థితులు ఆ దేశంలో ఏర్పడ్డాయి. రానురాను పరిస్థితి మారినా.. తాజాగా ఉక్రెయిన్ ఆర్మీ విడుదలచేసిన ఓ ఫొటో మళ్లీ ఆందోళన కలిగిస్తోంది.దానిపై ఉక్రెయిన్ తీవ్రఆరోపణలు చేస్తోంది.రష్యాపై అనుమానాలు వ్యక్తం చేసింది.

యుద్ధం జరుగుతున్న సమయంలో.. ఉక్రెయిన్ సైనికులు రష్యన్ ఆర్మీకి వ్యతిరేకంగా పోరాడారు. కానీ.. ఎక్కువ కాలం వారికి దీటుగా నిలవలేక.. చాలామంది లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారిని రష్యన్ ఆర్మీ ఓ రహస్య ప్రదేశంలో ఉంచిందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన ఉక్రెనియన్ యుద్ధ ఖైదీ (పీఓడబ్ల్యూ) పట్ల రష్యా వ్యవహరించిన తీరుపై కైవ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బందీలుగా ఉన్న ఉక్రెనియన్ సైనికులతో.. రష్యా ఎలా వ్యవహరిస్తుందో సూచించడానికి ఆ సైనికుడి 'ముందు, తరువాత చిత్రాలను' విడుదల చేసింది. వాటిల్లో అతను కృశించిపోయి కనిపించాడు. అతని ముఖం, కుడి చేయిపై భయానకంగా ఉంది. దీన్ని చూసిన వారంతా.. అతనిపై రష్యా పరిశోధనలు చేసిందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. రష్యాకు గతంలోనూ ప్రయోగాలు చేసిన అనుభవం ఉందని అంటున్నారు.

**అనేక ప్రయోగాలు చేసిన రష్యా..**

రష్యా సైనికులపై, ఇతరులపై అనేక ప్రయోగాలు చేసిందని ఇప్పటికీ వార్తలు వస్తున్నాయి. దాంట్లో ప్రధానమైంది రష్యన్ స్లీప్ ఎక్స్‌పైర్‌మెంట్. సైనికులు పహారా కాస్తున్న సమయంలో నిద్ర పోకుండా ఉండేందుకు, శత్రులవును తట్టుకునేందుకు, తిండి లేకుండా యుద్ధంచేసేందుకు చేపట్టిన ప్రయోగం ఇది. కానీ,దీన్నివారి దేశ సైనికులపై ప్రయోగించలేదు. ఐదుగురు ఖైదీలను బందీగా తీసుకొని,వారిని విడుదల చేస్తామని చెప్పి.. వారిపై రష్యా సైంటిస్టులు ఈ ప్రయోగం చేశారు. రష్యన్ శాస్త్రవేత్తలు చేసిన అత్యంత రహస్య ప్రయత్నమని చాలామంది చెప్పారు. ఇప్పుడు కూడా బందీలుగా ఉన్న ఉక్రెయిన్ సైనికులపై ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రష్యన్ స్లీప్ ఎక్స్‌పైర్‌మెంట్..**

1947లో సోవియట్ పరీక్షా కేంద్రంలోని ఒక రహస్య ప్రదేశంలో రష్యన్ స్లీప్ ఎక్స్‌పైర్‌మెంట్ జరిగిందని వార్తలు వచ్చాయి. ఐదుగురు ఖైదీలను సీల్ వేసిన ఓగ్యాస్ ఛాంబర్‌లో ఉంచారు. గాలిలో ప్రసరించే ఉద్దీపనతో నిరంతరం 30రోజుల పాటు మేల్కొనేలా చేసి, స్లీప్ ఎక్స్‌పైర్మెంట్‌ను స్టార్ట్‌చేశారు. 8 రోజులు గడిచాయి. 9వ రోజు నుంచి సీన్ మారింది. ఓ వ్యక్తి బిగ్గరగా అరవడం మొదలు పెట్టాడు. అయినా పరిశోధకులు డోర్ తీయలేదు. దీంతో తన కంఠాన్ని తానే తెంచేసుకున్నాడు. ఇలా రెండోవాడు కూడా అరవడం ప్రారంభించాడు. అయినా డోర్ తీయలేదు. లోపల ఉన్నవారందరు వింతగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. కొన్ని రోజులకు గది అంతా నిశబ్దంగా మారిపోయింది. శాస్త్రవేత్తలకు అనుమానం వచ్చి, గ్యాస్ ఆన్‌లోనే ఉంచి తలుపు తీశారు.

# గిద్దలూరులో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



గిద్దలూరు (చైతన్యరథం) అక్టోబర్ 10: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామ పంచాయితీలో గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ, మండల టీడీపీ నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగదలను వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు బాదుడే బాదుడు సంభందించి కరపత్రాలను పంపిణి చేసి వైసీపీ పాలనలో పేద బడుగుబలహీన వర్గాల ప్రజలపై వైసీపీ ప్రభుత్వం మోపుతున్న భారాన్ని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోనని వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి తిరుమలరెడ్డి రైతు నియోజకవర్గ అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి నల్లగుంట్ల మాజీ ఎంపీటీసీ బొడ్డు రంగయ్య మండల పార్టీ నాయకులు మేడమ్ జ్యోతింద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, సురవరపల్లి మాజీ సర్పంచ్ బాలిరెడ్డి, మోహన్‌రెడ్డి, వీర శేఖర్, గోపాలకృష్ణయ్య, కృష్ణబాబు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఉన్నాను.. నేను విన్నాను అంటూ ప్రజల్ని నిండా ముంచేశాడు : బి.వి జయనాగేశ్వర్‌రెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం) అక్టోబర్ 10: ఎన్నికల ముందు నేను ఉన్నాను, నేను విన్నాను, నేను చూసాను అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... ప్రజల నెత్తిన చేయిపెట్టి దోచుకుంటున్నారని, రాష్ట్రంలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరని టీడీపీ ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని ఉల్లిందకొండ గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో గౌరు చరితారెడ్డితో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్, మాజీ మంత్రి బి.వి మోహన్‌రెడ్డిలకు నివాళులర్పించారు. అనంతరం ప్రజలనుద్దేశంచి మాట్లాడుతూ... మాట తప్పను మడమ తిప్పని అని చెప్పి అందరి నెత్తిమీద చేతులు వేస్తూ తల నిమురుతూ అందరి నెత్తిన ముద్దులు పెడుతూ తీరా అధికారంలోకి వచ్చిన తరువాత గుద్దు మీద గుద్దు గుద్దుతూ ప్రజలందరినీ వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. అవ్వాతాతలకు మూడు వేల రూపాయలు పెన్షన్, మద్యపానాన్ని పూర్తి నిషేదిస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... ఇంత వరకు అమలు చేయకపోగా విద్యుత్‌ఛార్జీలు, అర్టీసీ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలు, వంట గ్యాస్ ధరలు భారీగా పెంచారని మండిపడ్డారు. తాను అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదా తెస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ఇంత వరకు విభజన హామీలు సైతం సాధించలేక పోయారని మండిపడ్డారు. ప్రజలందరికీ ఉచితంగా ఇసుక పంపిణీ, ఇంటింటికి వాలేంటీర్ల ద్వారా సన్న బియ్యం పంపిణీ, మహిళలందరికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని, రైతులందరికి రుణమాఫీ చేస్తామని, పేదలందరికి ఇండ్లు నిర్మిస్తామని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని పేర్కొన్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దాడులు చేసస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న నయ వంచనను ప్రజలకు వివరించి గ్రామంలోని ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ లాంతర్లు, కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేసి గ్రామంలోని ప్రజలకు కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు ఉచితంగా పంపిణీ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినీ మహానాడును విజయంతం చేయండి



నరసరావుపేట (చైతన్యరథం) అక్టోబర్ 10: ఈ నెల 19వ తేదిన జరిగే మినీ మహానాడును విజయంవతం చేయాలని నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు చదలవాడ అరవిందబాబు సూచించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూడేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేశారన్నారు. విద్యుత్తు, ఇంధన, నిత్యావసరాలు, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్‌ఛార్జీలు, చెత్త, ఇంటి పన్నులు ఇష్టానురాజ్యంగా పెంచేసి పేదలు, సామాన్యుల పై భారం మోపారన్నారు. అధినేత పర్యటనను విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కడియాల రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు పంగులూరి ఆంజనేయులు చౌదరి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మీరవాలి, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు వెన్న బాలకోటి రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్, కుమ్మేత కోటి రెడ్డి, గట్టుపల్లి సత్యనారాయణ, గూడూరు శేఖర్ మాబు, బడే బాబు, కాంద్రతి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ విజయానికి గాండ్ల కులస్తులందరూ సహకరించాలి

## • సాధికార సమతి రాష్ట్ర కన్వీనరు గాండ్ల విశాలాక్షి



తిరుపతి (చైతన్యరథం) అక్టోబర్ 10: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి గాండ్ల కులస్థులందరూ సహకరించాలని గాండ్ల, తెలికుల సాధికార సమితి రాష్ట్ర కన్వీనరు గాండ్ల విశాలాక్షి విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరం కపిలతీర్థం సమీపంలో గల శ్రీవారి అతిథి గృహంలో సోమవారం గాండ్ల, తెలికుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విశాలాక్షి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బీసీకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందన్నారు. టీడీపీ ఆవిర్భావానికి మునుపు బీసీ కులాల వారికి పెద్దగా ప్రాధాన్యత ఉండేది కాదన్నారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తరువాత బీసీలకు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అదే బాటలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కూడా వెళుతున్నారని గాండ్ల విశాలాక్షి చెప్పారు. రాష్ట్రంలో బీసీలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు కులాల వారీగా సాధికార కమిటీలు ఏర్పాటు చేస్తున్నారని ఆమె తెలియచేశారు. టీడీపీ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్న వారికి ఈ కమిటీల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఆమె చెప్పారు. టీడీపీ అభివృద్ధికి పని చేసే వారికి రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని విశాలాక్షి భరోసా ఇచ్చారు. సాధికార కమిటీ సభ్యులు టీడీపీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు. గాండ్ల కులస్థులను ఏకతాటి పైకి తీసుకువచ్చి 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసి టీడీపీ అవశ్యకతను వివరించాలన్నారు అనంతరం ముఖ్య అతిథులు మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ... తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి మరక లేకుండా ప్రజా సేవ చేశానన్నారు. సుమారు 30ఏళ్లుగా చిత్తూరులో ఉన్నానన్నారు. పార్టీకి, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు. రాజకీయాల్లో ఎలాంటి మరక లేని తనపై వైసీపీ వారు దురుద్దేశ్యంతో తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపారన్నారు. చేయని తప్పుకు చిత్తూరులో 30 రోజుల పాటు జైలులో ఉండాల్సి వచ్చిందని గౌనివారి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం... తెలుగుదేశం పార్టీ కోసం ఏ త్యాగానికైనా తాను సిద్ధంగా ఉంటానన్నారు. గాండ్ల కులస్థులందరూ టీడీపీకి అండగా నిలవాలని కోరారు. అంతకు మునుపు గాండ్ల కులస్థులు గౌనివారి శ్రీనివాసులును ఘనంగా సన్మానం చేశారు.

# పులివెందులలో పార్టీ జెండా ఎగరాలి: బిటెక్ రవి



**పులివెందుల (చైతన్యరథం) అక్టోబర్ 10:** రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, పులివెందులలో ఈసారి టీడీపీ జెండా ఎగురవేయాలని బీటెక్ రవి శ్రేణులకు సూచించారు. సోమవారం వేంపల్లి పట్టణంలో నూతన టీడీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న అరాచక ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ తిరగబడాలని, ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం అసన్నమైందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఓటర్ వేరిఫికేషన్ కార్యక్రమం పక్కాగా చేపట్టాలని, మార్పులు చేర్పులపై ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు అందించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో చర్చించాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల నిధులు వెంటనే చెల్లించాలి

● కడపలో సర్పంచుల నిరాహార దీక్ష...
సంఘీభావం తెలిపిన మల్లెల లింగారెడ్డి

**కడప (చైతన్యరథం) అక్టోబర్ 10:** గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సంఘం నిధులతో పాటు గ్రామ పంచాయతీల జనరల్ ఫండ్ ఖాతాల నుంచి నిధులు మాయం చేయడం జగన్ ప్రభుత్వానికి తగదని కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ప్రభుత్వ చర్యలకు నిరసనగా కడప నగరంలో జిల్లాలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు చేపట్టిన నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం లింగారెడ్డి మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో ఉంచిన నిధులను సైతం కాజేస్తున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయతీల ఖాతాలకే రక్షణ కరవైందని, ప్రజలు తమ బ్యాంకు ఖాతాలను భద్రపరచుకోవాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్ముడు కన్న కలలు నిజం చేయాల్సిన ప్రభుత్వమే పంచాయతీలపై కన్నెర్ర చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం జమ చేసిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు రాత్రికి రాత్రి కొల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత ఖాతాల్లో ఉన్న సొమ్మును హకర్లు కొల్లగొడుతుంటే భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం అదే తరహాలో ఖాతాలను ఖాళీ చేయడం



దుర్మార్గమన్నారు. ఖాతాల నుంచి తీసిన మొత్తాలను తిరిగి గ్రామ పంచాయతీలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట తప్పడం, మడమ తిప్పడం జగన్‌రెడ్డికి అలవాటే



**కమలాపురం (చైతన్యరథం) అక్టోబర్ 10:** విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు, మూడురాజధానుల ఏర్పాటు నిర్ణయాలను వ్యతిరేకేస్తూ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాట చెప్పడం, మడమ తిప్పడం అలవాటుగా మారిందని, ప్రభుత్వం మారిన ప్రతిసారీ పేర్లు మార్చుకుంటూ పోవడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లను బాగుచేయలేని జగన్‌రెడ్డి మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు రాజధానులకు మద్దతు తెలిపే వైసీపీ నాయకులకు సిగ్గుందా? అని ప్రశ్నించారు. నిజంగా జగన్‌రెడ్డికి చిత్తశుద్ధింటే రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని పరిపాలించడం చేతగాక ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య జగన్‌రెడ్డి చిచ్చుపెడుతున్నారని నరసింహారెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలి

● విజయవాడలో టీడీపీ నేతల ధర్నా



**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 10:** వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ తిరిగి పునరుద్ధరణ చేపట్టాలని సామాజిక కర్త ఈశ్వరయ్య విజయవాడ ధర్నా చౌక్ నందు చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు రాష్ట్ర పీఏసీ చైర్మన్, ఉరవకొండ శాసన సభ్యులు పయ్యావుల కేశవ్ సంఘీభావం తెలిపారు. వాల్మీకుల సమస్యలు, డిమాండ్లను నేరవేర్చాలని చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం 18 సామాజిక వర్గాల నాయకులు తమకు మద్దతు తెలిపారని ఈశ్వరయ్య తెలిపారు. వాల్మీకుల సమస్యలు పరిష్కరించాలని పార్లమెంట్‌లో సైతం టీడీపీ ఎంపీలు పోరాడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వహక కార్యదర్శి ధనేకుల వెంకటసుబ్బారావు, ఎన్టీర్ జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకృష్ణ, బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బూర కనకారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిసిపోగు రాజేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి శిరంసెట్టి నాగేంద్ర, ఎన్టీఆర్ జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు అద్దేపల్లి శివ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్, డివిజన్ పార్టీ అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్ (37), కుప్పల గంగాధర్(50), సురభి బాలు ప్రసాద్ (38), బోగవల్లి నాగబాబు(48), దేవరకొండ చక్రవర్తి(45) మైనార్టీ నాయకులు సయ్యద్ ఇమ్రాన్, సోను,ఎమ్ ఎమ్ బెగ్, బిసి నాయకులు కాళ్ళ ఈశ్వరరావు, కిలాని కామేష్,ఎన్టీర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మైలపల్లి రాజు, కార్యదర్శి పైలా సతీష్, ఘంటా రాజు ఐటీడీపీ నాయకులు బెవర రవి, తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్, కత్తి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రహదారులు

● పరిశీలించిన జయమంగళ



**కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 10:** రాష్ట్రంలోని రహదారులు ప్రమాదకరంగా మారాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే దెబ్బతిన్న రోడ్లను ఆయన పరిశీలించారు. సోమవారం కైకలూరు నుండి కోరుకొల్లు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ పడుతున్న ఇబ్బందిని గమనించి ఆమెకు సాయం అందించారు. చిన్న వర్షానికే రహదారులు పూర్తిగా కాలువలను తలపిస్తున్నాయని, వెంటనే రోడ్ల మర్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి

● ఉదయగిరిలో పార్టీ సర్వసభ్య సమావేశం



ఉదయగిరి (చైతన్యరథం) అక్టోబర్ 10: రాబోయే రోజుల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న కోరారు. సోమవారం ఉదయగిరి మండలం టీడీపీ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ మరియు సభ్యత్వాలు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు చేర్పులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ మరియు నాయకులు ఓబుల్ రెడ్డి, బొజ్జ నర్సింహులు, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మతకాల శ్రీనివాసులు, రమణారెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ రాజా, జిల్లా కార్యదర్శి అమ్మం రాజు, తెలుగు యువత అధ్యక్షుడు నందాని బ్రహ్మారెడ్డి సుబ్బారెడ్డి, మా భాష కేశవ నారాయణ, హుస్సేన్ అయ్యా తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

● బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 10: కార్యకర్తలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు వ్యాఖ్యానించారు. సోమవారం బాపులపాడు మండలం కానుమోలు, కే సీతారాంపురం మరియు దంటగుంట్ల గ్రామాలలో గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో గ్రామ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో తెలుగుదేశంపార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో ప్రతి నెలా గ్రామ సమావేశాలు జరిగేలా చూడాలని, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మందకొడిగా సాగుతుందని, మరియు ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని కోరారు. పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. గ్రామాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు మండల పార్టీ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. నాయకులు 24 గంటలు కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామాలలో సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చిన వాటిని పరిష్కరించడానికి నా సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.

# రేషన్ సరుకులు ఇవ్వలేని దద్దమ్మ జగన్‌రెడ్డి

● మోపిదేవిలో టీడీపీ శ్రేణుల ఆందోళన



మోపిదేవి (చైతన్యరథం) అక్టోబర్ 10: పేద ప్రజలకు అందించే రేషన్ సరుకులు పూర్తి స్థాయిలో అందించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మోపిదేవి మండల టీడీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రేషన్ దుకాణాలు ద్వారా అందించే నిత్యావసర వస్తువులు అక్టోబర్ నెలకు గాను పంచదార, కందిపప్పు, వంటి సరుకులు ఇవ్వక పోవటాన్ని నిరసిస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. హిందూవులు జరుపుకొనే దసరా,దీపావళి వంటి పండుగలకు చక్కెర, కందిపప్పు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం అంటూ ఆక్షేపించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు నడకుడిటి జనార్ధనరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, ఎస్సీసెల్ అధ్యక్షుడు మాతంగి జనార్ధన్, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు శీలం శ్రీరాములు, పుట్టి శ్రీనివాసరావు, గొర్రెపర్తి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సిహెచ్ పుల్లారావు, శివరామ ప్రసాద్, వీత స్టాలిన్, మండవ పవన్, సత్యానారాయణ, ప
ఒడు, చింతా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

# నరకానికి నకళ్లుగా నియోజకవర్గ రహదారులు

● రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అవనిగడ్డ ఆర్డీవోకు టీడీపీ నేతల వినతి



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 10: రాష్ట్రంలో రహదారుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నాయని అవనిగడ్డ నియోజకవర్గంలోని రోడ్లను వెంటనే మరమ్మత్తు చేపట్టాలని నియోజకవర్గ టీడీపీ నేతలు స్థానిక ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు మాట్లాడుతూ... అవనిగడ్డ నియోజకవర్గంలో రహదారుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నాయని, దాదాపు అన్ని రహదారులలో కొన్ని పాక్షికంగానూ, మరికొన్ని పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అంతంత మాత్రముగా ఉన్న రహదారుల పరిస్థితి మరింత దయనీయంగా మారాయని, ప్రజలు రోడ్లపై నడిచే పరిస్థితి లేదని వాపోయారు. వర్షాలకు రోడ్లు దెబ్బతినడంతో చిన్న చిన్న వాహనదారులు సైతం ప్రమాదాలకు గురౌతున్నారని అన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ఈ రోడ్లపై హాస్పిటల్‌కి వెళితే దారిలోనే ప్రసవిస్తారనే భావన ప్రజల్లో ఉందన్నారు. రాహదారుల పరిస్థితి మరి దారుణంగా ఉండటంపై స్పందనలో ఫిర్యాదు చేయడం జరిగిందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమములో కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి రామ్మోహన్‌రావు, లుక్కా శ్రీనివాసరావు, షేక్ బాబావలి, మెగా వత్తు గోపి, కోట సాయి, గుంటూరు వినయ్, చెన్ను గాంధీ, రేపల్లె అంకినీడు, పరిమిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి : మాలేపాటి సుబ్బానాయుడు

● రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఆర్డీవోకు టీడీపీ నేతల వినతి



కావలి (చైతన్యరథం) అక్టోబర్ 10: ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు డీ.ఈకి వినతిపత్రం అందజేశారు. సోమవారం కావలి నియోజకవర్గ టీడీపీ నేతలతో కలిసి భారీ ర్యాలీగా సుబ్బానాయుడు పంచాయతీరాజ్ కార్యాలయానికి వెళ్లి డి.ఈని కలిసి రహదారుల పరిస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ... కావలి డివిజన్‌లో ఏబజీ గ్రాంట్ కింద వంద కోట్ల ప్యాకేజ్ పనుల నిమిత్తం కావలి రూరల్ మండలం టెండర్ ఖరారైందని, రూరల్ మండలంలో సుమారు ఐదు కోట్ల 40 లక్షలకు సంబంధించిన పనులు కేటాయించడం జరిగిందన్నారు. బట్ల దిన్నె రహదారికి రూ.2.40 కోట్లు, జువ్విగుంటపాలెం రహదారికి రూ.1కోటి, కొత్తపల్లి రహదారికి రూ.1కోటి, వెంకటేశ్వరపురంకు రూ.1 కోటి చొప్పున 2019లోనే టెండర్లు ఖరారైనా ఇప్పటి వరకు పనులు ఎందుకు మొదలుపెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. గత మూడున్నరేళ్లగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై ప్రయాణించాలంటే జనం అనేక అవస్థలు పడుతున్నారని, రోడ్లు దుస్థితిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రహదారుల నిర్మాణం చేపట్టాలని, లేదంటే టీడీపీ అధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని సుబ్బానాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిదే గెలుపు!

● కుందుర్పి టీడీపీ ప్రత్యేక సమావేశంలో, పట్టభద్రుల ప్రతిజ్ఞ



కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 10: రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు శ్రేణులకు సూచించారు. సోమవారం కుందుర్పిలోని స్థానిక బాబా ఆశ్రమంలో నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ ప్రత్యేక సమావేశానికి పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... డిగ్రీ లేదా డిప్లొమా విద్యార్హతలు పూర్తి చేసిన పట్టభద్రులు వెంటనే తమ ఓటును వెంటనే నమోదు చేయించుకోవాలని, ఏప్రిల్‌లో జరిగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను పార్టీ క్యాడర్ ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. సమావేశంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుందుర్పి మండలంలోని 13 గ్రామపంచాయతీల, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఓటర్ల నమోదుకు ఉత్సహంతో, యనలేని ఆశక్తి కనబరుస్తున్న పట్టభద్రులు, డిప్లొమా హోల్డర్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండునెలలుగా జీతాలు లేక ఇళ్ళు గడవని పరిస్థితి

● దేవినేని ఉమా వద్ద గోడును వెళ్లగక్కిన పారిశుద్ధ్య కార్మికులు



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 10: విజయవాడ నగర శివారు జక్కంపూడి జె ఎన్ యు ఆర్ ఎం కాలనీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానికులుతో కలిసి సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కాలనీలోనే 54వ బ్లాక్ ప్రాంతంలో పరిశీలించే సమయంలో స్థానికంగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు అక్కడ చేరుకొని ఆయనకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. కనీసం చెత్త తీసుకు వెళ్లే తోపుడు బండ్లు మరమ్మత్తులు కూడా చేయించడం లేదని, తామే వాటిని మరమ్మతులు చేయించుకొని వాడుతున్నామని రెండు నెలలుగా జీతాలు లేక ఇళ్ళు గడవని పరిస్థితి నెలకొందని వారి సమస్యలను దేవినేని ఉమామహేశ్వరరావు వద్ద మొరపెట్టుకున్నారు. సంబంధిత అధికారులు, ఏజెన్సీ వారితో మాట్లాడి సత్వరమే వారి జీతాలు చెల్లించాలని కోరారు. అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... టీడీపీ హయాంలో జక్కంపూడి కాలనీకి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు కాలనీ దిక్కులేని స్థితిలో మారిపోయిందని, ఇంటికో జ్వరపీడిత బాధితుడు ఉండటం దారుణమన్నారు. ఒకవైపు మున్సిపల్ శాఖ అధికారులు గానీ, వైకాపా ఎమ్మెల్యే గానీ కాలనీ వైపు కన్నెత్తి చూడటం లేదని ఇక్కడ ప్రజలు బాధలు ప్రభుత్వానికి పట్టవా అంటూ దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ములాయంకు విజయవాడ పశ్చిమ టీడీపీ నేతల నివాళి



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 10: కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి ములాయం సింగ్ యాదవ్‌కి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేతలు నివాళులర్పించారు. సోమవారం స్థానిక ఎంపీ కేశినేని కార్యాలయంలో టీడీపీ శ్రేణులు ములాయం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. యులాయంకు టీడీపీతో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచేసుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

● పుట్టపర్తి ఎస్పీకి టీడీపీ నేతల ఫిర్యాదు



శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 10: ఇటీవల హిందూపురంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.టి.రామాంజనమ్మపై ప్రెస్‌క్లబ్‌లో జరిగిన దాడిపై ఇంత వరకు పోలీసులు యాక్షన్ తీసుకోవడం దారుణమని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.టి రామాంజనమ్మపై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని కోరుతూ సోమవారం పుట్టపర్తిలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లి అడిషనల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు, రామంజినమ్మ, కొల్లకుంటఅంజినప్ప, దేమకేతపల్లి అంజినప్ప,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబరత్నమ్మ పరిమళ, బేకరీ గంగాధర్సామకోటి, ఆదినారాయణ, రమేష్, లీలావతి, నవీన్, ప్రెస్ వెంకటేష్, మక్కాల్లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప మారుతి ప్రసాద్, నాగలింగ రెడ్డి నరసింహాప్ప, టీఎన్ఎస్ రమేష్, సురేందర్ యాదవ్హిందూపురం పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి, లక్ష్మీదేవి వీరాపురం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు మార్చితే ప్రజలు తలరాత మార్చడం ఖాయం

● హెచ్చరించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం) అక్టోబర్ 10: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పును నిరసిస్తూ సోమవారం అమడగూరు మండలం కేంద్రంలో టీడీపీ నేతలు చేపట్టి రిలే నిరాహార దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరు మార్చితే ప్రజలు నీ తలరాత మారుస్తారు జాగ్రత్త జగన్‌రెడ్డి అంటూ హెచ్చరించారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేర్లు మార్చే బుద్ధి జగన్‌రెడ్డి మానుకోవాలని, లేదంటే రాబోయే రోజుల్లో తాము సరైన గుణపాఠం చెబుతామన్నారు. పేర్లు పెట్టుకోవాలంటే వైఎస్ భారతి పేరును బార్లకు, మరుగుదొడ్లుకో పెట్టుకుంటే మంచిదన్నారు. ఈ మూడున్నరేళ్ల వైసీపీ పాలనంతా విధ్వంసం, విద్వేషాలతో సాగితుందని, పోలవరం, అమరావతి రాజధానిని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. జగన్ అసమర్థత కారణంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. అమరావతి రాజధాని రైతులు చేస్తున్న యాత్రే వైసీపీకి చివరికి అంతిమయాత్రగా నిలుస్తుందన్న ఆయన... తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని బినామీ పేర్లతో లేపాక్షి ,వాన్ పీక్‌లలో లక్షల ఎకరాలు కారు చౌకగా కొట్టేశారని మండిపడ్డారు. సీఎం పదవిని అడ్డం పెట్టుకొని జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వం దోచేశాడని, ఇసుక ,మద్యం, సిమెంట్ ,స్టీలు ధరలు విపరీతంగా పెంచి జనాన్ని పీక్కుతింటున్నారని మండిపడ్డారు.

### నియోజకవర్గానికి ఏం చేశారో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చెప్పాలి

పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి హయాంలో నియోజకవర్గ ఏవిధంగా అభివృద్ధి చెందిందో చెప్పాలని పల్లే రఘునాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి వస్తే నియోజకవర్గంలోని 193 చెరువులకు నీళ్లు ఇస్తానని ప్రకటించిన శ్రీధర్‌రెడ్డి మూడున్నరేళ్లగా ఏం చేస్తున్నారని నిలదీశారు. కనీసం రోడ్లు కూడా వేయలేని స్థితిలో శ్రీధర్‌రెడ్డి ఉన్నారని, పుట్టపర్తి ప్రాంతానికి నీళ్లు ఇవ్వడానికి ఈఏపీ కింద గత ప్రభుత్వం రూ.100 కోట్లకుపైగా నిధులు మంజూరు చేసిందని, కానీ శ్రీధర్‌రెడ్డి చేతగానీ తనంతో ఆ నిధులు సద్వినియోగం కాలేదన్నారు. ఇప్పటికైనా ఆ త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి పుట్టపర్తి ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీజెడ్పీటీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కాలే నాయక్, టీడీపీ జిల్లా నాయకులు సామకోటీ ఆదినారాయణ, బొమ్మయ్య ,టీడీపీ మండల నాయకులు కంచనగారి పల్లి రాజారెడ్డి,మలక రాజారెడ్డి, రెడ్డెప్ప, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసం పారదర్శకంగా వ్యవహరించండి!

## • సోలార్ పార్కుపై కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 10:** రాయదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామంటున్న సోలార్ ప్రాజెక్టు అమలు తీరుపై తాను వ్యక్తం చేసిన అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయలేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆయన రాయదుర్గంలోని తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. సోలారు పార్కు ఏర్పాటును తాము వ్యతిరేకించడం లేదని, దాని అమలు తీరు పలు అనుమానాలను కలిగిస్తోందన్నారు. రైతులకు, ప్రజలకు దానిపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. సదరు ప్రాజెక్టుపై తాను రెండు రోజుల క్రితం మూడు అనుమానాలను పత్రికా ముఖంగా వ్యక్తం చేశానన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సోలార్ పార్కుల నిర్మాణం కోసం రైతుల నుండి భూములను కొన్నారే గానీ, లీజు ప్రాతిపదికన తీసుకోలేదన్నారు. 2015లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోలార్ పవర్ కార్పొరేషన్ పేరుతో ప్రభుత్వం ఒక సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సంస్థ దాదాపు 4 వేల మెగా వాట్లతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సోలార్ పార్కులను అభివృద్ధి చేసిందన్నారు. అలాంటి సంస్థ ద్వారా ఎందుకు భూములను సేకరించడం లేదని ఆయన ప్రశ్నించారు. అదీ కాకపోతే ఏ.పీ.ఐ.ఐ.సి ద్వారా ఎందుకు భూములను కొనుగోలు చేయలేదన్నారు. ఏ.పీ.ఐ.ఐ.సికి వేల కోట్లతో ప్రాజెక్టులు చేపట్టిన అనుభవం ఉందన్నారు. ఇలాంటి పెద్ద సంస్థలను వదిలి, ఆర్థికంగా పరిపుష్టం లేని, సోలార్ ప్రాజెక్టు నిర్మాణాల్లో ఎటువంటి అనుభవం లేని నెడ్ క్యాప్ అనే చిన్న సంస్థకు రాయదుర్గం సోలారు పార్కు బాధ్యలను అప్పగించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు.

### నెడ్ క్యాప్ సంస్థకు ఎటువంటి అనుభవం లేదు

దాదాపు15 వేల ఎకరాల రైతుల భూములు సేకరించి, వాటిని అదాని సంస్థకు అప్పజెప్పి తద్వారా వచ్చిన డబ్బులను రైతులకు ఇవ్వడం, ఇటువంటి ప్రక్రియలో నెడ్ క్యాప్ సంస్థకు ఎటువంటి అనుభవం లేదన్నారు. భూసేకరణ, పారిశ్రామిక పార్కుల ఏర్పాటులో అనుభవమున్న సోలారు పవర్ కార్పొరేషన్ లేదా ఏ.పీ.ఐ.ఐ.సి లాంటి పెద్ద సంస్థలను రంగంలోకి దింపి, రైతుల భూములను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకు లీజు ద్వారా భూములను సేకరిస్తున్నారని ప్రశ్నించారు. లీజుకు భూములివ్వడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ తదితర ఆర్థిక సహాయలను రైతులు కోల్పోతారన్నారు. రైతులకు దీర్ఘకాలిక, పంట రుణాలు ఉంటే, బ్యాంకుల నుండి రుణాలు కట్టాలని ఒత్తిడి కూడా వస్తుందన్నారు. ఇన్ని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ భరోసా కూడా లేదన్నారు. అయితే నిన్న నెడ్ క్యాప్ డైరెక్టర్ విడుదల చేసిన పత్రికా ప్రకటన, సాక్షి పేపర్లో ప్రచురించిన వార్తల్లో తాను వ్యక్తపరిచిన ఏ అనుమానాలకు సమాధానం చెప్పకపోవడం విచారకరమన్నారు. లీజుకు ఇచ్చిన భూములపై రైతులకు హక్కు ఉండదని తానెక్కడ చెప్పలేదన్నారు.

### లేపాక్షి నాలెడ్జ్ కోసం భూములిచ్చిన రైతులకు ఈనాటికీ న్యాయం జరగలేదు

అదాని సంస్థకు రైతులు ఇచ్చే భూములకు ప్రభుత్వం నుండి ఎటువంటి గ్యారెంటీ లేదని ఆయన స్పష్టం చేశారు. పేరుకే పెద్ద ప్రాజెక్ట్ అయిన అదాని సంస్థ సోలార్ ప్రాజెక్టు నిర్మాణాలపై తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. 2020 సంవత్సరంలోనే 4600 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి, సరఫరా చేస్తామని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం చేసుకొన్న అదానిసంస్థ ఇంతవరకు దేశంలో ఎక్కడా ఒక్క మెగా వాట్ విద్యుత్ కూడా సరఫరా చేయలేదన్నారు. సోలార్ ప్రాజెక్ట్ కోసం రైతులు ఇచ్చిన భూములకు నెడ్ క్యాప్ సంస్థ డైరెక్టర్ రమణ రెడ్డి, ఏ.పీ.ఐ.ఐ.సి ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిలలో ఎవరు గ్యారెంటీ ఉంటారని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ కోసం భూములిచ్చిన రైతులకు ఈనాటికీ న్యాయం జరగలేదన్నారు. భూములు పోగొట్టుకున్న రైతులు బోరున విలపిస్తున్నారన్నారు. రాయదుర్గం సోలార్ పార్క్ మరో లేపాక్షి హబ్ కుంభకోణం కాదని ఎవరు గ్యారెంటీ ఇస్తారని కాలవ శ్రీనివాసులు ప్రశ్నించారు. ఒక లక్ష్యం కోసం భూమిలిచ్చిన రైతులు ఆ లక్ష్యం నెరవేరనప్పుడు రైతులు పడే బాధ, అవేదన, ఆర్థికంగా చితికిపోవడం కళ్లారా చూస్తున్నామన్నారు. ఇలాంటి సందర్భంలో రాయదుర్గం రైతులకు కూడా ఇలాంటి పరిస్థితి రాకూడదనే తన ఆలోచన, ఉద్దేశమని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మండల కన్వీనర్ కురుబ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పట్ల స్పందన లేని స్పందన కార్యక్రమం దండగ

## • అసహనం వ్యక్తం చేసిన చింతమనేని ప్రభాకర్



**దెందులూరు (చైతన్యరథం) అక్టోబర్ 10:** ప్రజా సమస్యల పట్ల స్పందన లేని స్పందన కార్యక్రమం దండగ కార్యక్రమంగా మారిందని దెందులూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, సీనియర్ నేత చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక స్పందన కార్యక్రమంలో ఆయన పలు సమస్యలపై అధికారుల దృష్టి తీసుకొచ్చారు. దెందులూరు నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు టీడ్కో ఇళ్ల కోసం ప్రభుత్వానికి డబ్బులు కట్టి అధికారు చుట్టూ తిరగడం సరిపోతుందని, సొంతింటి కోసం అనేక మంది అప్పులు చేసి ప్రభుత్వానికి డిపాజిట్లు కట్టి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయంపై అనేక సార్లు స్పందనలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని చింతమనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై స్పందించిన స్పందన కార్యక్రమం ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు. అర్హులైన వికలాంగులకు సైతం పింఛన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడంలేదని, వికలాంగులకు పింఛన్ ఇవ్వలేని జగన్‌రెడ్డి మూడు రాజధానులు కడతానని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఏడాది నాటికైనా ప్రజా సమ్యలు తీర్చాలని చింతమనేని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారు

## • వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవడం ఖాయం



**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 10:** వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయారని, జగన్ అన్ని వర్గాల ప్రజల్ని నమ్మించి నట్టేట ముంచారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థినిగా గాడు చిన్ని లక్ష్మి కుమారి పోటీ చేస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీ కుమారికి బోండా ఉమా అభినందలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు నిరాశ, నిస్పృహ ఎక్కువగా ఉన్నాయని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఉద్యోగస్తులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి విడుదల చేయలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. ఇకనుంచి జరిగే ఏ విధమైన ఎన్నికల్లో నైనా తెలుగుదేశం పార్టీ విజయభేరీ మోగించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణారావు, గంటా కృష్ణమోహన్, ఆదిబాబు, రాజు, సోము,అనిల్, ముని శంకర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి

● యువనేత రితేష్‌రెడ్డి పిలుపు



బద్వేలు (చైతన్యరథం) అమరావతి: జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు బతికే పరిస్థితులు లేవని, నిత్యావసరాల ధరల నుంచి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు ఇలా అన్ని విధాలుగా ప్రజల్ని పీక్కుతింటున్నారని బద్వేలు నియోజకవర్గ టీడీపీ యువనేత రితేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నియోజకవర్గంలోని గోపవరం మండలం, బుచ్చనపల్లె గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంకాలమ్మ గుడి వద్ద నుండి రామాపురం మీదుగా బ్రాహ్మణపల్లె గ్రామం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ఏ వర్గం సంతోషం లేరని, టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధిని తాము చేసినట్లుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి చేయలేక ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపవరం మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఈద్గాను మార్చారు

● అధికారులు పట్టించుకోవాలని డిమాండ్

నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 10: బారా షహీద్ దర్గా ఈద్గా ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, ఈ విషయంలో అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం దుర్మార్గమని రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి హయాత్‌బాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆర్భాటాలు తప్ప అభివృద్ధి చేయడం లేదని, కేవలం మాటలకే పరిమితమైయ్యారని అన్నారు. దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాత్రులు అనేక మంది వ్యసనపరులు వ్యభిచారం చేసేవారు దర్గా చుట్టుపక్కలే ఉంటున్నారని, అయినా అధికారులు ఏవరూ చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. రాజకీయాలు



పక్కనపెట్టి మత విశ్వాసాలను గౌరవించి మైనార్టీ పెద్దలతో సంప్రదించి దర్గా పవిత్రతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరు వానలో ఉత్సాహంగా సాగిన జ్యోతుల నవీన్ పాదయాత్ర

జగ్గంపేట (చైతన్యరథం) అక్టోబర్ 10: జోరు వానలో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా జ్యోతుల నవీన్ చేపట్టిన పాదయాత్ర ఉత్సాహంగా సాగుతోంది. ఆరో రోజు నవీన్ పాదయాత్రకు మాజీమంత్రి, కాకినాడ జిల్లా టిడిపి పరిశీలకులు బండారు సత్యనారాయణమూర్తి, కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ మాజీ



ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్తిబాబు తదితరులు సంఘీభావం తెలిపారు. సోమవారం జగపతినగరంలో మొదలైన పాదయాత్ర కిర్లంపూడి, రామకృష్ణాపురం వరకు సాగింది. జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ... ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపుతూ ప్రజలకు నేనున్నాననే భరోసా కల్పిస్తూ జ్యోతుల నవీన్ చేపట్టిన యాత్ర ముందుకు సాగింది. ఈ సందర్భంగా బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ జ్యోతుల నవీన్ పాదయాత్ర ప్రజల్లో చైతన్యం తీసుకొస్తుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి దోహదపడు తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో తీసుకెళ్తూ పాదయాత్ర చేస్తున్న నవీన్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర చూసి జగన్ భయపడుతున్నాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయిందని ప్రజలపై పెను భారంపడేలా అన్ని ధరలు పెరిగిపోయాయన్నారు. సామాన్య ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అసహ్యించుకుంటున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరుమార్పు దారుణం

● పాశిం సునీల్ కుమార్ మండిపాటు



గూడూరు (చైతన్యరథం) అక్టోబర్ 10: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, అభివృద్ధి చేయడం చేతగానీ జగన్‌రెడ్డికి ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడుని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాశిం సునీల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు దివి శివరామ్ ముఖ్య అతిథిగా... హాజరైయ్యారు. ఆనాడు రాష్ట్రానికి హెల్త్ యూనివర్సిటీకి అవసరం ఉందని గుర్తించి ఎన్టీఆర్ దానికి స్థాపించారని, అనంతరం చంద్రబాబు ప్రభుత్వం ఆ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారని అన్నారు. అసలు సంబంధం లేని వైఎస్ఆర్ పేరును వర్సిటీకి పెట్టి ఎన్టీఆర్‌ను ప్రజలకు దూరం చేయాలని జగన్‌రెడ్డి భావిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం, గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి ఫలాలకు తమ పేర్లు వాడుకుని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనివర్సిటీకి తిరిగి నియమించాలని సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, పార్టీ నియమించిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం వేగవంతంగా చేపట్టాలని, పార్టీ పిలుపు మేరకు చేపట్టే బాదుడే బాదుడు కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర/పార్లమెంట్/నియోజకవర్గ/ మండల/ అనుబంధ కమిటీ సభ్యులు మరియు సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మినీమహానాడు విజయంతం చేయండి : యరపతినేని

గురజాల (చైతన్యరథం) అక్టోబర్ 10: ఈనెల 19వ తేదిన గురజాలలో చేపట్టే మినీమహానాడును విజయంవతం చేయాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శ్రేణులకు సూచించారు. గురజాల టౌన్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని అధికారం లోకి తీసుకురావటానికి ప్రణాళిక రూపొందించటానికి వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

● చిలకలూరుపేటలో తెలుగు మహిళల క్యాండిల్ ర్యాలీ



చిలకలూరుపేట (చైతన్యరథం) అక్టోబర్ 10: రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా సోమవారం సాయంత్రం పట్టణంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకులు జరీనా సుల్తానా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో దేవిక అనే మహిళ మీద ఒక మానవ మృగం ప్రేమించలేదని తెగ నరికిన సంఘటన బాధించిందని ఇలాంటివి జరుగుతున్న ప్రభుత్వం నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. ఈమధ్య పల్నాడు జిల్లాలో విద్యార్థిపై ఆ హాస్టల్ వార్డెన్ కొన్ని నెలలుగా ఇబ్బందులకు గురిచేసి విద్యార్థికి అబార్షన్ చేయించిన సంఘటన జరిగిందని ఆమె గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో అత్యాచారాలు, మానభంగాలు, బెదిరింపులు చేస్తుంటే పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. ఇటీవల కుక్క కాటుకు గురైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్లు లేవని చెప్పిన సంఘటన వైద్య శాఖలో చూస్తూనే ఉన్నామని, అలాగే ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేస్తున్నగా వర్షపు నీరు పడుతుంటే బకెట్లు పెట్టి కాన్పు చేసిన సంఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షులు అనిత భయ్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో మహిళను హత్య చేసిన సంఘటనలో ఇంతవరకు నిందితుడికి శిక్ష పడలేదని, ఈ రాష్ట్రంలో దిశా చట్టం మహిళలకు రక్షణగా ఉంటుందని చెప్పుకునే వైసిపి నాయకులు ఏమయ్యారని అన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం హయాంలో మహిళలకు రక్షణ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, రాయి పద్మ, కొత్త కుమారి, జంగా సుజాత, కూనల ప్రమీల, కంచర్ల కరుణ, జరపల లక్ష్మీబాయి, వీర కుమారి, స్వాతి భాయి, కాసులమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నగిరిలో తెలుగు మహిళల కొవ్వొత్తుల ర్యాలీ



నగిరి (చైతన్యరథం) అక్టోబర్ 10: రాష్ట్రంలో మృగాళు రెచ్చిపోతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే సమాజంలో మృగాళ్లు రోజు రోజుకు పెరిగిపోతున్నారని చిత్తూరు జిల్లా నగిరిలో తెలుగుమహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. నగిరిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలకు నిరసనగా కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ... కాకినాడలో ప్రేమించడం లేదని ఒక అమ్మాయిని దారి కాసి గొంతు కోసి చంపేసాడు ఓ దుర్మార్గుడు. ఆడబిడ్డకు ఇంట్లో ఉన్న, స్కూల్‌కి వెళ్లినా, కాలేజీకి వెళ్లినా ప్రాణ, మానాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దిక్కుమాలిన దిశా చట్టాలు అంటూ ప్రచారం తప్ప రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆడపిల్లకు అన్యాయం జరిగితే గన్ కన్నా ముందు జగన్ వస్తాడు అన్న మంత్రి రోజా మాటలు ఏటు పోయాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి మీరా, చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాళ్ల. లక్ష్మీ ప్రసన్న, నగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగరత్న, కార్యదర్శి శ్రీమతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రజిని, నగిరి రూరల్ మండల అధ్యక్షులు గాలి లక్ష్మి పుత్తూరు ప్రధాన కార్యదర్శి మోహన తదితరులు పాల్గొన్నారు.

# దేవిక కటుంబానికి న్యాయం చేయాలి

● చెన్నుపాటి ఉషారాణి ఆధ్వర్యంలో తెలుగు మహిళల నిరసన



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 10: తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషా రాణి ఆధ్వర్యంలో సోమవాం జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో కాకినాడలో విద్యార్థిపై జరిగిన హత్యకు ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో కూరడ గ్రామంలో దేవికా అనే విద్యార్థిని అతి దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రంలో మద్యం మత్తులో పడి యువత ఉచ్చ నీచాలు లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతుందని, యువత చెడు దారిలో పడుతున్నారని, జగన్‌రెడ్డి ప్రభుత్వం వీటన్నింటినీ కట్టడి చేయకపోగా అలసత్వం వహించడం వల్ల రాష్ట్రంలో మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి హోంమంత్రి మహిళ అయి ఉండి ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్న కనీసం కట్టడికి తగు చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. మహిళా కమిషన్ చైర్పర్సన్ ఇటువంటి సంఘటనల పై స్పందన కరువైందని అన్నారు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవిక కుటుంబానికి తక్షణమే ఆర్థికంగా ఆదుకొని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాళ్లు షేక్ ఆషా, మాద్దాల రుక్మిణి,చిట్టా నిర్మల,బుదాల నందకుమారి,సునీత, లక్ష్మి సూర్యకుమారి,విజయ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ ఏది?

● ఏలూరులో ఉన్నమట్ల సునీత ఆధ్వర్యంలో ఆందోళన



**ఏలూరు (చైతన్యరథం) అక్టోబర్ 10:** సమాజంలో రోజురోజుకు మృగాళ్లు పెరిగిపోతున్నారని, ప్రేమించడం లేదని ఒక అమ్మాయిని దారి కాసి గొంతు కోసి చంపేసిన దుర్మార్గుడికి ఇంత వరకు శిక్ష పడలేదని, వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డకు ఇంట్లో ఉన్న ప్రాణ,మానాలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. దిశా చట్టాలు అంటూ ప్రచారాలు తప్ప, రక్షణ ఎక్కడ? అని ఆమె ప్రశ్నించారు. కాకినాడ ఘటనను నిరసిస్తూ ఏలూరులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు మహిళలు పాల్గొన్నారు.



రాష్ట్రం లో మహిళల పై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా GD నెల్లూరు నియోజకవర్గంలోని పెనిమూరు మండలంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న చిత్తూరు మహిళా పార్లమెంట్ అధ్యక్షురాలు కార్జాల అరుణ

## జగన్‌రెడ్డి పాలనలో మహిళలపై పెరిగిపోతున్న దాడులు




**చిత్తూరు (చైతన్యరథం) అక్టోబర్ 10:** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా జీడీ నెల్లూరు నియోజకవర్గంలో టీడీపీ మహిళా నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెనిమూరు మండలంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న చిత్తూరు మహిళా పార్లమెంట్ అధ్యక్షురాలు కార్జాల అరుణ తదితరులు పాల్గొన్నారు. మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే రోజుల్లో జగన్ ప్రభుత్వానికి మహిళలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు.

## నీరు-చెట్టు పెండింగ్ బిల్లులతో సన్న కారు రైతుల ఇక్కట్లు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి:** గత మూడేళ్లుగా నీరు-చెట్టు బిల్లులు పెండింగ్‌లో పెట్టడం దారుణమని, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా పలువురు ఆత్మహత్య చేసుకోగా, వందలాదిమంది అప్పుల ఊబిలో కూరుకుపోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడును నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి పెండింగ్ బిల్లుల పురోగతిని నివేదించారు. దీనిపై ఆయన స్పందిస్తూ నీరు-చెట్టు బిల్లులు అందక రైతుల ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. నీరు చెట్టు నిధులు విడుదలకు జూన్ నెలలో జీ.వో లు మాత్రమే ఇచ్చి రైతుల ఖాతాలకు ఇప్పటి వరకు నగదు ను పూర్తిగా జమ చేయకపోవడం చాలా దారుణం అన్నారు. నీరు - చెట్టు బాధితులకు బిల్లులు అందే వరకు కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే అవసరమైతే ధిక్కార పిటిషన్లు వేసి పనులు చేసిన రైతులకు అండగా ఉండాలని నీరు - చెట్టు ఫిర్యాదుల విభాగానికి సూచన చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... నీరు-చెట్టు పెండింగ్ బిల్లులు చెల్లించాలని నేటివకు 4551 మంది గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, ఆరువారాల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆదేశాలిచ్చానా అమలుచేయకపోవడంతో సుమారు 2640 మంది బాధితరైతుల ధిక్కార పిటిషన్లు వేశారని తెలిపారు. చివరిగా రూ.200 కోట్లకు సంబంధించి జీ.ఓ మాత్రమే ఇచ్చి నగదు చెల్లించకుండా ట్రెజరీ అధికారులు,మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేక 4 నెలలుగా కాలయాపన చేయడం చాలా దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సి.ఎఫ్.ఎం.ఎస్ టోకెన్లు పడిన రూ.1277 కోట్ల బిల్లులకు సంబంధించి ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం రూ.429 కోట్లు విడుదల చేసినట్లయిందని పేర్కొన్నారు. నీరు చెట్టు పనులు చేసిన సన్న చిన్న కారు రైతులు మూడేళ్లు పూర్తవడంతో ఆర్థికంగా చితికిపోయి వడ్డీలు కట్టలేక అప్పులపాలై నానా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికీ పనులు చేసిన రైతుల్లో కర్నూలు జిల్లా పాణ్యం లో ఒకరు, ప్రకాశం జిల్లా గిద్దలూరు లో ఒకరు మనోవేదనతో మరణించారని విశాఖపట్నం జిల్లాలో మాజీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గండి ముసిలినాయుడు కు గుండెపోటు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేసిన రైతులు కోట్ల డబ్బు ఉన్న కాంట్రాక్టర్లు కాదని కేవలం గ్రామాల్లో అభివృద్ధి కోసం పనులు చేసిన అభివృద్ధికాముఖులు అని గుర్తించి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెమో ల పేరుతో కక్షపూరిత ధోరణిని విడనాడి గతంలో నరేగా బిల్లులు చెల్లించిన విధంగా గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు నీరు చెట్టు బిల్లులు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీరు చెట్టు పెండింగ్ బిల్లుల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, కవులూరి రాజచంద్రమౌళి,పోతుగంటి పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది

- సత్యసాయిజిల్లాలో తెలుగుమహిళల నిరసన ర్యాలీ



**సత్యసాయి జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 10:** రొద్దం మండలం దొడగట్ట పంచాయతీలో సోమవారం తెలుగు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని, రోజు రోజుకు మృగాళ్లు రెచ్చిపోతున్నా ప్రభుత్వం ఇంత వరకు ఏ ఒక్కరని శిక్షించలేదని వాపోయారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో మహిళలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ మేరకు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో సత్య సాయి జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జయప్పా. రమంజి. కృష్ణ నాయక్. వెంకటేష్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



తెలుగుమహిళసెక్రటరీ గుడిపల్లి వాణి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన

## ఆడబిడ్డకు అన్యాయం జరిగితే రోజా చెప్పిన గన్ ఏం చేస్తోంది?: సుంకర పావని




**కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 10:** రాష్ట్రంలో ఏ ఆడబిడ్డకు అన్యాయం జరిగినా గన్ కంటే జగన్ ముందు వస్తారని డబ్బాలు కొట్టిన రోజా కాకినాడ ఘటనపై ఎందుకు స్పందించడం లేదని టీడీపీ మహిళా నేత సుంకర పావని నిలదీశారు. కాకినాడలో జరిగిన ఘటనపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. దిశా చట్టం పేరుతో హడావిడి చేస్తున్న జగన్ ప్రభుత్వం మహిళలపై దాడులు పెరిగిపోతున్నా, దోషుల్ని పట్టుకోవడం పూర్తిగా విఫలమైందన్నారు. నాడు నేను విన్నాను,నేను ఉన్నాను, నేను చూశాను అని మహిళలకు వాగ్దానం చేసినా జగన్ మోహన్ రెడ్డి,అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు,దాడులు జరుగుతూ ఉంటే ఏ ఒక్కసారి కూడా ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు.